


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 14 మార్చి 2026 16 పేజీలు


# నేటి నుండి ఎస్.ఎస్.సి. పరీక్షలు

## - అరగంట ముందే చేరుకోవాలి - పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు

**సూర్య, హుజురాబాద్**



ఈనెల 14 నుండి ఏప్రిల్ 13 వరకు జరిగే పదవ తరగతి పరీక్షలకు విద్యాశాఖ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. గతంలో మాదిరిగా కాకుండా ఈ ఏడాది ఒక్కొక్క పరీక్ష మధ్య మూడు, నాలుగు రోజులు సెలవులు ఉండడంతో ఏప్రిల్ 16 వరకు పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9.30 నుండి 12.30 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. పదవ తరగతి పరీక్షలు రాసే పిల్లలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు గాను ప్రభుత్వం విద్యుత్తు, మంచి నీటి, ఫర్నిచర్ సౌకర్యాలను కల్పించింది. ఏదైనా పరీక్షా కేంద్రాల్లో సరైన ఫర్నిచర్ లేకపోతే ఇతర పాఠశాలల నుండి ఆయా పరీక్ష కేంద్రాలకు తెప్పించుకునే విధంగా ఏర్పాటు చేశారు. హుజురాబాద్ డివిజన్ లోని హుజురాబాద్, జమ్మికుంట, శంకరపట్నం, వీణవంక, ఇల్లందకుంట మండలాల్లో పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఐదు మండలాల్లో 18 పరీక్ష కేంద్రాలు ఉండగా అందులో 2,713 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. హుజురాబాద్ మండలంలో పదవ తరగతి పరీక్ష కేంద్రాలు నాలుగు ఉండగా 821 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. ఇల్లందకుంట మండలంలో రెండు పరీక్ష కేంద్రాలకు గాను 189 మంది, వీణవంక మండలంలో మూడు పరీక్ష కేంద్రాల్లో 316 మంది, జమ్మికుంట మండలంలో ఆరు పరీక్ష కేంద్రాలకు గాను 1092 మంది, శంకరపట్నం మండలంలో మూడు పరీక్ష కేంద్రాల్లో 295 మంది పరీక్షలు రాస్తున్నట్లు విద్యాశాఖ (మిగతా 8లో)



## ప్రజలకు ఇబ్బందులు లేకుండా

# గ్యాస్ సిలిండర్ల నిల్వలు

## - రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**


ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్రంలో ఎల్ పి జి సిలిండర్ల నిల్వలు అందుబాటులో ఉన్నాయని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాలు, వ్యవసాయ, నీటిపారుదల, సంబంధిత శాఖల అధికారులతో ఎల్ పి జి సిలిండర్ల నిల్వలు, సాగునీటి ప్రాజెక్టులలో నీటి నిల్వలు, రబీ పంటల సాగు, ధాన్యం కొనుగోలు కార్యాచరణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఈ కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాటాడుతూ రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అధికారులు ఆయిల్ కంపెనీలలో ప్రతి రోజు సమీక్షించాలని తెలిపారు. జిల్లా స్థాయిలో ఎల్ పి.జి డీలర్లతో సమావేశం నిర్వహించి జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసి ప్రతి రోజు సమీక్షించాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులలో సాగునీటికి, త్రాగునీటికి సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని, సక్రమంగా వినియోగించుకునేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. రబీ పంటల (మిగతా 8లో)






# గమ్యం.. గందరగోళం..!

## - సాంకేతికత ఉన్నా తప్పని తిప్పలు.. - బస్సుల కోసం ప్రయాణికుల నిరీక్షణ




**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రయాణాన్ని సులభతరం చేయాల్సిన సాంకేతికత, ప్రయాణికులను నడిరోడ్డుపై నిలబెడుతోంది. 'గమ్యం' చేరాల్సిన వేళ 'గందరగోళం' ఎదురవుతోంది. అత్యాధునిక జీపీఆర్ఎస్ వ్యవస్థ అందుబాటులో ఉన్నప్పటికీ అది క్షేత్రస్థాయిలో విఫలమవుతుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ బస్సుల రాకపోకలను తెలుసుకునేందుకు ప్రవేశపెట్టిన ట్రాకింగ్ యాప్‌లు చాలా సందర్భాలలో మొరాయిస్తున్నాయి. బస్సు ఎక్కడుందో చూపించకపోవడం, ఒకవేళ చూపించినా అది పాత లొకేషన్‌ను ప్రదర్శించడంతో ప్రయాణికులు అయోమయానికి గురవుతున్నారు. స్మార్ట్ ఫోన్ చేతిలో ఉన్నా, బస్సు ఎప్పుడు వస్తుందో (మిగతా 8లో)

## నేడు కరీంనగర్ నుండి కొండగట్టుదాకా

# "అంజన్న ఆశీర్వాద యాత్ర"

- అంజన్నకు మొక్కులు చెల్లించేందుకు సంజయ్ పాదయాత్ర
- బండి సంజయ్ తో కలిసి పాదయాత్ర చేయనున్న బీజేపీ ప్రజాప్రతినిధులు
- 8 గంటల్లో 40 కి.మీల పాదయాత్ర చేసి అంజన్నకు మొక్కులు చెల్లించుకోనున్న బండి సంజయ్

**సూర్య కరీంనగర్** 8లో




# వైద్యమో.. రామచంద్రా..

## - ఏరియా ఆసుపత్రిలో గర్భిణికి వైద్యం నిరాకరణ
## - అత్యవసర వేళ 'గైనిక్' వైద్యం కరువు
## - గర్భిణీకి తప్పని ప్రసవ తిప్పలు
## - 45 రోజులుగా విధులకు డాక్టర్ గైర్హాజరు
## - అంబులెన్స్ సిబ్బందిపై నర్సు చిత్కారాలు

**సూర్య, వేములవాడ**

వైద్యో నారాయణో హరి అని నమ్మి వస్తే.. వైద్యమో రామచంద్రా అన్న చందంగా వేములవాడ ఏరియా ఆసుపత్రికి వెళ్లిన తొమ్మిది నెలల నిండు గర్భిణికి అక్కడి సిబ్బంది ప్రవర్తించిన తీరు స్థానికంగా కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళ్తే.. రుద్రంగి మండలానికి చెందిన ఓ గర్భిణీకి ప్రసవ వేదన మొదలవ్వడంతో, కుటుంబ సభ్యులు ఆశతో 108 అంబులెన్స్‌లో వేములవాడ ఏరియా ఆసుపత్రికి చేరుకున్నారు. కానీ, అక్కడ ఆమెకు స్వాగతం (మిగతా 8లో)





# ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం

## - దేశంలో అత్యధిక డిమాండ్ ఉన్న పంటను రైతులు సాగు చేయాలి
## - ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

రైతులు వ్యవసాయ సాగులో ఆదాయం అర్జిం చాలంటే మార్కెట్ పరిస్థితులు అర్థం చేసుకొని డిమాండ్ ఉన్న పంటల వైపు మొగ్గు చూపాలని, ఆయిల్ ఫామ్ సాగుతో అత్యధిక ఆదాయం పొందవచ్చని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. “ప్రజా పాలన ప్రగతి ప్రణా ళిక” కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో రైతు విజ్ఞాన యాత్ర, శిక్షణ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతు లు సిద్దిపేట జిల్లా నరిమెట్టలో ఆయిల్ ఫెడ్ ఫ్యాక్టరీ సందర్శన, శిక్షణ, మార్కెటింగ్ అవగా




హన కార్యక్రమానికి వెళుతున్న బస్సును ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జెండా ఊపి ప్రారంభిం చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో మారుతున్న నూతన సాంకేతికతను ఉపయోగించి వ్యవసాయ సాగు చేయాలనీ, రైతులు వ్యవసాయ సాగులో ఆదాయం అర్జిం చాలంటే మార్కెట్ పరిస్థితులు అర్థం చేసుకొని డిమాండ్ ఉన్న పంటల వైపు మొగ్గు చూపాల న్నారు. నేడు దేశంలో అత్యధిక డిమాండ్ ఉన్న పంట ఆయిల్ ఫామ్ సాగనీ, ఆయిల్ ఫామ్‌లో అంతర పంటలు సైతం సాగు చేపట్టి రైతులు ఆదాయం పొందవచ్చు అన్నారు. జిల్లా రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించాలని అన్నారు. శిక్షణ కార్యక్రమాన్ని రైతులు సద్విని యోగం చేసుకోవాలి అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి లత, సాంకేతిక ఉద్యాన అధికారి శ్యాంప్రసాద్, హార్టికల్చర్ అధి కారి స్వాతి, జిల్లా రైతులు పాల్గొన్నారు.

---

# గ్యాస్ కొరత సామాన్యుడిపై తీవ్ర ప్రభావం

## - యుద్ధం వల్ల గల్ఫ్ కుటుంబాల్లో ఆందోళన - యుద్ధం ఆపేందుకు కేంద్రం ప్రయత్నం చేయాలి
## - మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా గ్యాస్ కొరత సామాన్యులపై తీవ్ర ప్రభావం చూపుతోందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అమెరికా సామ్రాజ్య వాదంతో ఇజ్రాయిల్‌తో కలిసి అమె రికా ఇరాన్‌పై యుద్ధం చేస్తుండడంతో యుద్ధం ప్రభావం యావత్ ప్రపంచంపై పడుతోంద న్నారు. అమెరికా శాంతి కాముక దేశంగా అభివర్ణించుకుంటూ మరో దేశంపై దాడి చేయడం సరికాదన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో భారత్ పూర్తిగా పాకిస్తాన్‌పై పట్టు సాధించే సమయంలో పాకిస్తాన్ కు అండగా అమెరికా ఇండియా పై ఒత్తిడి చేసి, నిలిపి వేసేలా చేసిందన్నారు. క్రూడాయిల్ ధర పెరగడంతో వాణిజ్య అవసరాలకు వినియోగించే కుకింగ్



గ్యాస్ ప్రభావం పాఠశాలల వసతి గృహాలపై పడుతోందన్నారు. ముఖ్యంగా సామాన్యుడిపై తీవ్రమైన ఆర్థిక భారం మోపుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొరత రాకుండా, అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్న రానున్న రోజుల్లో ధరలు పెరిగే అవకాశం ఉందన్నారు. యుద్ధం అనంతరం ఊహించిన దాని కన్న ఎన్నో రెట్లు యుద్ధ ప్రభావం ఉంటుందన్నారు. ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లిన తెలంగాణ వాసులు గల్ఫ్ దేశాల్లో లక్షల్లో ఉన్నారని, వారి క్షేమంపై ఇక్కడ కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. యుద్ధ నివారణకు భారత్ తన వంతు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉజ్వల పథకం కింద కొంత రాయితీ కల్పిస్తోందని, గ్యాస్ ధర పెంపు భారం మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే భరిం చేలా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి సీఎంను కోరారు. ప్రపంచంలోని ముస్లింల కు పవిత్ర మాసం అయిన రంజాన్ మాసంలో యుద్ధం నిలిచిపోయేలా శాంతిని కోరుకునే దేశంగా కేంద్ర ప్రభుత్వం యుద్ధం ఆపేందుకు పార్లమెంట్‌లో తీర్మానం చేసి, యుద్ధం ఆపేందు కు ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా దేశ ప్రధానికి జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సమా వేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కండ్లపల్లి దుర్గయ్య, బండ శంకర్, గాజుల రాజేందర్, పుప్పాల అశోక్, దామోదర్‌తో పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

---

# కళ్యాణ లక్ష్మి పథకం పేదలకు వరం

## - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య సారంగాపూర్**



కళ్యాణ లక్ష్మి పథకం పేదలకు వరమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. సారంగాపూర్ మండలనికి చెందిన 12 మంది లబ్ధిదా రులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 3 లక్షల 25 వేల రూపా యల చెక్కులను,10 మంది ఆడబిడ్డల కు కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 10 లక్షల రూపాయలు చెక్కులను, పెంబట్ల గ్రామానికి చెందిన హన్మండ్ల రాజేశం గల్ఫ్‌లో మరణించగా వారి కుటుంబ సభ్యులకు 5 లక్ష ల ప్రొసీడింగ్ పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సారంగాపూర్ మండలంలో 11 మహిళా సంఘ భవనాలు మంజూరు అయ్యాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ నిబంధనలు కఠిన తరం చేయడం వల్ల రాష్ట్రాలకు ఇబ్బందిగా మారిందని నిబంధనలు సడలించడం ద్వారా గ్రామాల్లో ఉపాధి హామీ కార్మికులకు గ్రామాలకు ఉపయోగంగా ఉంటుందని అన్నారు. మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియ పూర్తి చేసి గృహప్రవేశాలు చేసే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని అన్నారు. మండలంలో అటవీ ప్రాంతగ్రామాల్లో ఇళ్ల నిర్మాణా నికి అవసరమైన అనుమతుల విషయంలో ప్రభుత్వపరంగా కృషి చేస్తామని అన్నారు. రేచపల్లి గ్రామంలో పశు వైద్యశాల సమస్య తన దృష్టికి వచ్చిందని నిధులు మంజూరుకు కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వహిదొద్దీన్, ఎంపీడీవో సలీం, రెవిన్యూ పరిశీలకులు వడ్డేపల్లి వెంకటేష్, సర్పంచులు సంతోష్ నాయక్, చేకుట అరుణ శేఖర్ యాదవ్,మల్యాల జ్యోతి శ్రీనివాస్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# జిల్లా జైల్లో ఖైదీలకు ఆరోగ్య పరీక్షలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని కారాగారంలో ఉన్న ఖైదీలను డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎన్ శ్రీనివాస్ శుక్రవారం పరీక్షించి చికిత్సలు అం దించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖైదీలు అందరికీ ఉచితం గా హెచ్ఐవి, హెపటైటిస్ బి,సి,రక్తపరీక్షలు చేయడం జరిగిందని ఎవరికైనా వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత ఉచితంగా మందులు సరఫరా చేయడం



జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల పాథాలజిస్ట్ డాక్టర్ కె ప్రవీణ్, ఖిలగడ్డ వైద్య అధికారి డాక్టర్ సంతోష్, ఐసిటిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**-ఎంఇఓ బోనగిరి ప్రభాకర్**

**సూర్య వెల్గటూర్**

నేటి నుండి వచ్చే నెల 16 తేదీ వరకు జరుగనున్న పదవ తరగతి పరీక్షల కు హాజరు కానున్న విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఇఓ బోనగిరి ప్రభాకర్ తెలిపారు. వెల్గటూర్ మండలంలో 379 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానునున్నట్లు ఎంఇఓ తెలిపారు. చెగ్యాం ఉన్నత పాఠశాల,కుమ్మరిపల్లి ఆదర్శ పాఠశాలలో ఏ, బి పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుం డా కట్టుదిట్టమైన ఏర్పాటు చేశామని ఎంఇఓ పేర్కొన్నారు. పరీక్షలు ఉద యం 9 గంటల 30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12 గంటల 30 నిమి షాల వరకు జరుగుతాయని, విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు 30 నిమిషాల ముందు చేరుకోవాలని ఆయన సూచించారు.

# పలువురి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామ మాజీ ఉప సర్పంచ్ బూసనవేణి శ్రీనివాస్ యాదవ్ తల్లి మరణించగా వారి కుటుంబ సభ్యులను, అలాగే మంగ్య నాయక్ తండా గ్రామ మాజీ సర్పంచ్ బంగారి మరణించగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పరామర్శిం చారు. వీరి వెంట గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్,రాయికల్ పట్టణ మండల నాయకులు తదితరులు ఉన్నారు.

# మండలంలో ఎంపిడిఓ పర్యటన

**సూర్య ఇబ్రహీంపట్నం**



ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగ ముగా ఎంపిడిఓ ఓదెల రామకృష్ణ మండలంలోని తిమ్మాపూర్ గ్రామం లో ప్రతి ఇంటిలో డ్రైడే ఫ్రైడేనీ పరి శీలించడం జరిగింది. మరియు తిమ్మాపూర్ తండా గ్రామంలో ప్రీరా స్కూలు లో మధ్యాహ్న భోజనం పరిశీలించారు, మహిళ సంఘం భవన నిర్మాణం, నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ పనులను పరిశీ లించి పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇట్టి కార్యక్రమం లో మండల పంచాయతీ అధికారి మహేశ్వర రెడ్డి, సర్పంచ్ మేఘవత్ లత, పంచాయతీ కార్యదర్శిలు రమేష్, నిరోష, ANM, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ అధ్యక్షురాలు అరుణకు ఉమేన్స్ డే అవార్డు

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు క్యారం గుల అరుణ ఉమేన్స్ డే అవార్డు అందుకున్నారు. జగిత్యాల జిల్లా కలెక్టరెట్ సముదాయంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్స వాల ముగింపు సమావేశం జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులు, మహిళా ఉద్యోగులు, అధికారిణిలు పాల్గొనగా ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కల క్టర్ బిఎస్ లత, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌లు హాజరయ్యారు. జగిత్యాల జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలిగా ఏకగ్రీ వంగా ఎన్నికైన అరుణ ఉద్యోగుల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడు తుండగా ఈమెకు ఉమేన్స్ డే అవార్డును అదనపు కలెక్టర్ లత, జగిత్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్‌లు సన్మానించి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అరుణను ఉద్యోగులు, జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, నాల్గవ తరగతి ఉద్యోగులు నారాయణ, సతీష్ కుమార్, భాగ్య అభినందనలు తెలిపారు.





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శనివారం 14 మార్చి 2026




# రేపటి నుంచి పదో తరగతి పరీక్షలు

## - 34 కేంద్రాల్లో ఏర్పాట్లు - పరీక్ష రాసే విద్యార్థులు అరగంట ముందే చేరుకోవాలి

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

ఈ నెల 14వ తేదీ శనివారం నుంచి పదో తరగతి పరీక్షలు మొదలు కానున్నాయి. జిల్లాలోని 34 పరీక్షా కేంద్రాల్లో అధికారులు ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. నిర్ణీత పరీక్ష సమయం తరువాత ఐదు నిమిషాలు వరకు విద్యార్థులను అనుమతిస్తారు.

**- 34 కేంద్రాల్లో పరీక్షలు**

పదో తరగతి పరీక్షలకు మొత్తం 7317 మంది విద్యార్థులు హాజరుకానుండగా, బాలురు 3511, బాలికలు 3806 మంది పరీక్షలు రాయనున్నారు. పరీక్షా కేంద్రాల్లో డెస్కులు, తాగునీరు, టాయిలెట్స్, ట్యూబ్ లైట్స్ ఇతర సౌకర్యాలు కల్పించారు. జిల్లాలో 34 కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. కుసుమ రామయ్య జడ్పీ హైస్కూల్ (బాయ్స్) సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ వెంకంపేట సిరిసిల్ల, సిద్దార్థ ఇంగ్లీష్ మీడియం పత్తిపాక వీధి సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ అంబేద్కర్ నగర్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (బాలికల) ఏ వింగ్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (బాలికల) బీ వింగ్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ నెహ్రూనగర్, ప్రభుత్వ హైస్కూల్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (వొకేషనల్) తంగళ్ళపల్లి, తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ చందుర్తి, జడ్పీ హైస్కూల్ రుద్రంగి, జడ్పీ హైస్కూల్ (వొకేషనల్) ఇల్లంతకుంట, కేరళ మోడల్ స్కూల్ ఇల్లంతకుంట, జడ్పీ హైస్కూల్ గాలిపెల్లి, జడ్పీ హైస్కూల్



జిల్లెల, జడ్పీ హైస్కూల్ లింగన్నపేట, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేములవాడ, శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ వేములవాడ, గౌతం హైస్కూల్ వేములవాడ, జడ్పీ హైస్కూల్ (బాలికల) వేములవాడ, కిడ్స్ కాన్వెంట్ హైస్కూల్ వేములవాడ, హంసిని డిజి హైస్కూల్ వేములవాడ, జడ్పీ హైస్కూల్(బాయ్స్) గంభీరావుపేట (వొకేషనల్), జడ్పీ హైస్కూల్(బాలికల) గంభీరావుపేట, జడ్పీ హైస్కూల్(బాయ్స్) ముస్తాబాద్, జడ్పీ హైస్కూల్ (బాలికల) ముస్తాబాద్ (వొకేషనల్), జడ్పీ హైస్కూల్ ఎల్లారెడ్డిపేట ఏ వింగ్, జడ్పీ హైస్కూల్ ఎల్లారెడ్డిపేట బీ వింగ్, జడ్పీ హైస్కూల్ వీర్నపల్లి (వొకేషనల్), టీఎస్ మోడల్ స్కూల్ కోనరావుపేట, సిరిసిల్ల (వొకేషనల్), జడ్పీ హైస్కూల్ ధర్మారం, జడ్పీ హైస్కూల్ బోయినపల్లి (వొకేషనల్), జడ్పీ హైస్కూల్ విలాసాగర్‌ల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు.

**- 144 సెక్షన్ అమలు**

పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేయనున్నారు. అలాగే పరీక్ష కేంద్రాల సమీపంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ జిరాక్స్ దుకాణాలు మూసివేయాలని, పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దని అధికారులు సూచించారు.

**- పర్యవేక్షణకు బృందాలు**

పరీక్షల పర్యవేక్షణకు వివిధ శాఖల అధికారులతో బృందాలు ఏర్పాటు చేశారు. చీఫ్ సూపరింటెండెంట్లు 34, డిపార్ట్ మెంటల్ అధికారులు 34, సిట్టింగ్ స్క్వాడ్ 34, ఫ్లయింగ్ స్క్వాడ్ రెండు టీంలు, అడిషనల్ డిపార్టుమెంటు ఆఫీసర్స్, స్టేట్ లెవెల్ అబ్జర్వర్స్, కస్టోడియన్ అధికారులను నియమించారు.

**- ప్రశాంతంగా పరీక్షలు రాయాలి**

**- గరిమ అగ్రవాల్, కలెక్టర్**

పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్. ఎలాంటి ఒత్తిడి లేకుండా... ప్రశాంతంగా పరీక్షలు రాయాలి. పరీక్షల మధ్య విరామ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. పరీక్షా సమయనికంటే ముందే చేరుకోవాలి.

## భక్తుల పట్ల మర్యాదగా వ్యవహరించాలి

**- ట్రాఫిక్ సీఐ మోడెం సురేష్ - ఆటో డ్రైవర్లతో ప్రతిజ్ఞ**

**సూర్య, వేములవాడ**




వేములవాడ పట్టణంలోని తిప్పు పూర్ బస్టాండ్ వద్ద గల వేముల వాడ మండల ఆటో డ్రైవర్స్ యూనియన్ పాయింట్ వద్ద శుక్ర వారం ట్రాఫిక్ సీఐ మోడెం సురేష్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మోడెం సురేష్ మాట్లాడుతూ వేములవాడకు వచ్చే భక్తులతో ఆటో డ్రైవర్లు మర్యాదగా, క్రమశిక్షణతో వ్యవహరించాలని సూచించారు. వాహనాలకు సంబంధించిన అవసరమైన పత్రాలు అయిన రిజిస్ట్రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్, ఫిట్నెస్ తదితర పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. అదేవిధంగా అన్ని ఆటో డ్రైవర్లు యూనిఫాం ధరించి అప్రమత్తంగా ఉండి రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మోటారు వాహన చట్టంలోని ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ భక్తుల పట్ల మర్యాదగా, బాధ్యతతో వ్యవ హరించాలని ఆటో డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు, ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో సుమారు 200 మంది ఆటో డ్రైవర్లు హాజరయ్యారు.

## పది పరీక్షలకు సర్వం సిద్ధం

**- మండల విద్యాధికారి శ్రావణ్ కుమార్**

**సూర్య, బోయినపల్లి**



విద్యార్థులు ఒత్తిడికి లోనూ కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. బోయినపల్లి మండలంలో శనివారం నుండి ఏప్రిల్ 13 వరకు జరిగే పదవ తరగతి పరీక్షలు జరుగనుండగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాటు చేశారు. ఫ్యాన్స్,లైట్స్ త్రాగునీరు ఇతర సౌకర్యాలతో పాటు ఆరోగ్య వైద్య సిబ్బంది ఉంటారని అన్నారు. మండలంలో బోయినపల్లి,విలాసాగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఉండగా బోయినపల్లి పరీక్ష కేంద్రంలో ఆదర్శ పాఠశాల,కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, కోరం,స్తంభంపల్లి,బోయినపల్లి, ఒక ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పరీక్షలు రాయనుండగా విలాసాగర్ పరీక్ష కేంద్రంలో విలాసాగర్, వెంకట్రావుపల్లి, నర్సింగ పూర్,కొదురుపాక పాఠశాల విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని విద్యాధికారి శ్రావణ్ కుమార్ తెలిపారు. బోయినపల్లిలొ 155 విద్యార్గులు పరీక్షలు రాయనుండగా 10 మంది ఇన్విజిలేటర్లు పని చేస్తారని విలాసాగర్ లో 88 మంది విద్యార్థులు పరీక్షలు రాయనుండగా 7 మంది ఇన్విజిలేటర్లు ఉంటారని తెలిపారు.

## వెల్లివిరిసిన మతసామరస్యం...

**- గులాబీ నీడలో 'ఇఫ్తార్'**

**- ముస్లిం సోదరులకు 'చెల్మెడ' రంజాన్ శుభాకాంక్షలు**

**సూర్య, వేములవాడ**



రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని వేములవాడ నియోజకవర్గంలో మతసామరస్యం వెల్లివిరిసింది. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహా రావు ముస్లిం సోదరులకు భారీ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ వేడుకలో వందలాది మంది ముస్లిం సోదరులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఇఫ్తార్ సమయంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో నమాజ్ నిర్వహించారు. అనంతరం చల్మెడ లక్ష్మీనరసింహారావు స్వయంగా ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి, వారికి రంజాన్ పండుగ ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మైనారిటీల సంక్షేమానికి పెద్ద పీట వేశారని కొనియాడారు. షాదీ ముబారక్, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు వంటి పథకాలు ముస్లిం కుటుం బాల్లో వెలుగులు నింపాయని గుర్తు చేశారు. ముస్లిం మైనారిటీలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



## పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**- పోషకాహారం అందించాలి**

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- సిరిసిల్ల అశోక్ నగర్‌లోని అంగన్వాడీ కేంద్రంలో ఆకస్మిక తనిఖీ**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**



అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల పట్టణం అశోక్ నగర్‌లోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు రిజిస్టర్ తనిఖీ చేసి, మొత్తం ఎందరు పిల్లలు ఉన్నారు. రోజూ ఎందరు వస్తున్నారో ఆరా తీశారు. పలువురు పిల్లల తల్లులతో మాట్లాడి, గుడ్డు, పోషకాహారం ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లల ఎత్తు, బరువు కొలిచిన వివరాలు, ఆన్లైన్ అలాగే రిజిస్టర్ నమోదు చేసిన వివరాలు పరిశీలించారు. కేంద్రంలో నిలువ ఉన్న గుడ్లు, బాలా అమృతం తనిఖీ చేశారు. పిల్లల ఎత్తు, బరువు కొలిచే యంత్రాల పనితీరు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలు రోజూ వచ్చేలా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లలు, గర్భిణులు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## రాష్ట్ర వాలీబాల్ జట్టు కోచ్‌గా పంతం ప్రభాకర్...

**సూర్య, బోయినపల్లి**




భువనేశ్వర్‌లో జరిగే జాతీయస్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొనే తెలంగాణ మహిళల వాలీబాల్ జట్టుకు కోచ్‌గా పంతం ప్రభాకర్ వ్యవహరించనున్నట్లు సిరిసిల్ల జిల్లా విలాసాగర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ తెలిపారు. స్వతహాగా వాలీబాల్ క్రీడాకారుడైన పంతం ప్రభాకర్ విలాసాగర్ హైస్కూల్లో ఫిజికల్ డైరెక్టర్గా విధులు నిర్వర్తిస్తున్నాడు. గత నెల 16 నుండి 20 వరకు వేములవాడలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మార్చి 2 నుండి 12 వరకు జరిగిన ప్రత్యేక శిక్షణ శిబిరం జరిగింది. ఈ జట్టుకు పంతం ప్రభాకర్ కోచింగ్ ఇచ్చాడు. దీంతో తెలంగాణ రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ ప్రభాకర్ ను రాష్ట్ర జట్టుకు కోచ్‌గా నియమించింది. ఈ జాతీయ స్థాయి పోటీలు భువనేశ్వర్‌లో ఈ నెల 14 నుండి 20 వరకు జరుగుతాయి. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ గత పది రోజులుగా రాష్ట్ర జట్టుకు నిర్వహించిన శిక్షణ శిబిరం ఫలితంగా క్రీడాకారులు తమ నైపుణ్యాలు మెరుగుపరుచుకున్నట్లు చెప్పారు. గతంతో పోలిస్తే ఈసారి రాష్ట్ర జట్టు పటిష్టంగా ఉందని జాతీయ పోటీలో మెరుగైన ప్రతిభ కనబరుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పంతం ప్రభాకర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, ఎంఈఓ శ్రవణ్ కుమార్, విలాసాగర్ గ్రామ సర్పంచ్ ఏనుగుల కనుకయ్య, పాఠశాల హెచ్ఎం బొలగం శ్రీనివాస్ సహా ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## అంగన్వాడిలో అక్షరాభ్యాసం

**సూర్య, వేములవాడ**



వేములవాడ మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డు శాత్రాజ్‌పల్లి ఇందిరానగర్ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు శుక్రవారం అక్షరా భ్యాసం కార్యక్రమం నిర్వ హించారు. ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య, సూపర్వైజర్ అంజమ్మ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మూడవ వార్డు కౌన్సిలర్ గుడిసె సంతోష్ కరుణాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ గుడిసె పద్మ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి, విద్యాభ్యాసం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ గుడిసె పద్మ,ఆశా వర్కర్లు ఎడవల్లి వజ్ర,కన్నం వసంత, అంగన్వాడి పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కమిషన్ల కోసమే టెండర్ల జాప్యమా?

**- మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ ప్రశ్న**

**- రూ.50 కోట్ల అభివృద్ధి పనులకు అనుమతి ఉన్నా టెండర్లు ఓపెన్ కాకపోవడంపై ప్రశ్నలు**

**- కమిషన్ల కోసం జాప్యం చేస్తున్నారా అంటూ బీజేపీపై మాజీ మేయర్ ఆరోపణలు**

**- LOA జారీ చేసి వెంటనే పనులు ప్రారంభించాలని సర్దార్ రవీందర్ సింగ్ డిమాండ్**

**- కొత్తగా విలీనమైన గ్రామాల అభివృద్ధి నిలిచిపోయిందని ఆవేదన**

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ నగర అభివృద్ధి పనుల టెండర్లలో జాప్యం జరుగుతోందని మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన కరీంనగర్‌లో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (UIDF) పథకం కింద నగరంలో చేపట్టనున్న 87 అభివృద్ధి పనులకు రూ. 50 కోట్ల పరిపాలనా అనుమతి ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. ఇందులో UIDF నుంచి రూ. 40 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 10 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. కొత్తగా నగర పాలక సంస్థలో విలీనమైన గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి



కోసం ఈ నిధులు వినియోగించాల్సి ఉందన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రాకముందే జనవరి 17, 2026న టెండర్లు పిలిచినా ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ (LOA) జారీ చేయకుండానే కొబ్బరికాయలు కొట్టి ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కమిషన్ల కోసం బేరసారాలు చేస్తూ టెండర్లు ఓపెన్ చేయడం లేదని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు విశ్వసించి బీజేపీకి మద్దతు ఇచ్చినా నగర అభివృద్ధి పనులు ప్రారంభించకపోవడం సరికాదన్నారు. నగరంలో కొత్తగా విలీనమైన గ్రామాల అభివృద్ధి కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, వెంటనే LOA జారీ చేసి అభివృద్ధి పనులు ప్రారంభించాల్సిందిగా ఆయన కోరారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ సహా అధికారులు ఈ విషయంపై దృష్టి సారించాలని సర్దార్ రవీందర్ సింగ్ విజ్ఞప్తి చేశారు.

## వేసవిలో నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా

**సూర్య, హుజురాబాద్**



వేసవిలో ప్రజలకు విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన నిరంతర విద్యుత్తు అందించేందుకు చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగా హుజురాబాద్ 33/11 కేవి ఉప కేంద్రంలో అదనంగా 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ చీఫ్ ఇంజనీర్ (ఆపరేషన్) బి. అశోక్, కరీంనగర్ సూపరిండెంట్ ఇంజనీర్ (ఆపరేషన్) వి. గంగాధర్, డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్), డివిజనల్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్) ఏడిఈ లక్ష్మారెడ్డి, పలువురు ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ అదనపు ట్రాన్స్‌ఫార్మర్ అమరికతో హుజురాబాద్ పట్టణంలో విద్యుత్ లోడ్‌ను సమతుల్యం చేసి వినియోగదారులకు మరింత విశ్వసనీయమైన, మెరుగైన నిరంతర విద్యుత్ సరఫరా అందించడానికి దోహదపడుతుంది.

## కార్యకర్తలే పార్టీకి బలం... ఆపదలో అండగా ఉంటాం

**- తిమ్మాపూర్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు రావుల రమేష్**

**సూర్య, తిమ్మాపూర్**



కష్టాల్లో ఉన్న పార్టీ కార్యకర్తలను, వారి కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని తిమ్మాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, నుస్తులాపూర్ మాజీ సర్పంచ్ రావుల రమేష్ భరోసా ఇచ్చారు. శుక్రవారం ఆయన మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి, ఇటీవల మరణించిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. రేణికుంట గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త తాళ్లపల్లి మహేష్ గౌడ్ ఇటీవల అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న రావుల రమేష్ ఆయన నివాసానికి వెళ్లి, మహేష్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, తన వంతుగా తక్షణ ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఏ ఆపద వచ్చినా పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అదేవిధంగా, వచునూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ శాఖ అధ్యక్షుడు అందే సంతోష్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ క్రమంలో సంతోష్ నివాసానికి వెళ్లిన రమేష్, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పార్టీ కోసం కష్టపడే శ్రేణులకు ఏ కష్టం వచ్చినా తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ పరామర్శ కార్యక్రమాల్లో రేణికుంట సర్పంచ్ ఎలుక ఆంజనేయులు, నేదునూరు



సర్పంచ్ కనకం లక్ష్మి కొమ రయ్య, మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, మాజీ సర్పంచ్ ఉమారాణి, ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొలంగూర్‌లో లారీ - బైక్ ఢీ

**- ఇద్దరికి గాయాలు... ఒకరి పరిస్థితి విషమం**

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలంలోని మొలం గూర్ ఎక్స్ రోడ్డు సమీపంలో లారీ – మోటార్ సైకిల్ ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. వివరాల ప్రకారం... మెట్టుపల్లి గ్రామానికి చెందిన అంతడుపుల నరేష్ (35), వంగల సంపత్ రెడ్డి మొలం గూర్‌లో జరిగిన శుభకార్యానికి హాజరై తిరిగి గ్రామానికి వెళ్తున్నారు. ఈ సమయంలో హుజురాబాద్ నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న లారీ ఎదురుగా వచ్చి వారి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నరేష్ తలకు తీవ్ర గాయం కావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లగా, వంగల సంపత్ రెడ్డికి కాలు విరి గింది. రోడ్డుపై పడిన వారిని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబు లెన్స్‌కు సమాచారం అందించగా 108 సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి, పైలెట్ గోపి ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించారు. అనంతరం వారిని అంబులెన్స్‌లో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నరేష్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలుపగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బడ్జెట్‌లో 30 శాతం విద్యకు కేటాయించాలి

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని బిసి అజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర అభివృద్ధికి విద్యా రంగం కీలకమని, మొత్తం బడ్జెట్‌లో కనీసం 30 శాతం నిధులను విద్యాశాఖకు కేటాయించాలని కోరారు. విద్యాభివృద్ధి ద్వారానే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని, ముఖ్యంగా బిసి, ఎస్సీ, ఎస్టీ ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు ముందుకు రావడానికి ప్రభుత్వ పథకాలు మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రత్యేకంగా గురుకుల పాఠశాలలు పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఆశాకిరణంగా మారాయని, అయితే రాష్ట్రంలో ఇప్పటికీ అనేక గురుకుల పాఠశాలలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయని, దీని వల్ల విద్యార్థులు చదువుకు అనుకూలమైన వాతావరణం లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం లైబ్రరీలు, సైన్స్, కంప్యూటర్ ల్యాబ్‌లు, క్రీడా మైదానాలు, డిజిటల్ క్లాస్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. విద్యా రంగాన్ని బలోపేతం చేయడం ద్వారానే రాష్ట్ర భవిష్యత్తు బలపడుతుందని, రాబోయే బడ్జెట్‌లో విద్యకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన కోరారు.

## ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




లక్ష్యం మేరకు ఓటర్ల మ్యాపింగ్ పూర్తి చేసే ప్రక్రియలో భాగంగా బూత్ స్థాయి అధికారుల, ఏజెంట్ల నియామకం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో రాష్ట్ర ఎన్నిక అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అధికారులకు మ్యాపింగ్ ప్రత్యేక పై విధివిధానాలను సూచించారు. పది రోజుల్లోగా 80 శాతం లక్ష్యం మేరకు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. ఈ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ పాల్గొన్నారు.

## చిరిగిన చర్మం.. బయటపడ్డ పేగులు

**- దారుణంగా లేగ దూడపై దాడి..**
**- స్పందించని అధికారులు**

**సూర్య, తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామంలో క్రూర జంతువుల దాడి ఘటన ఉద్రిక్తతకు దారితీసింది. గడ్డం శ్రీనివాస్ అనే రైతుకు చెందిన లేగ దూడపై గుర్తుతెలియని జంతువులు అత్యంత దారుణంగా దాడి చేయగా, ఈ విషయంలో అధికారుల తీరుపై గ్రామస్తులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. గురువారం రాత్రి జరిగిన ఈ దాడిలో లేగ దూడ చర్మం చీలిపోయి, పేగులు బయటకు వచ్చేలా జంతువులు విరుచుకుపడ్డాయి. ఉదయాన్నే ఈ దారుణాన్ని చూసిన రైతు మరియు గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. జంతువుల సంచారం గ్రామం లోపలి వరకు రావడంతో ప్రాణహాని పొంచి ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందించేందుకు అటవీ శాఖ అధికారులకు గ్రామస్తులు పలుమార్లు ఫోన్ చేశారు. అయితే, అధికారులు ఫోన్ చేసినా స్పందించకపోవడం, ఘటనా స్థలానికి సకాలంలో చేరుకోకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు క్రూర జంతువుల దాడితో భయం భయంగా గడుపుతుంటే, రక్షణ కల్పించాల్సిన ఫారెస్ట్ అధికారులు కనీసం ఫోన్ కూడా ఎత్తడం లేదు. ఇంత నిర్లక్ష్యమా అంటూ గ్రామస్తులు అధికారులపై మండిపడుతున్నారు.

## నేటి నుండి పదవ తరగతి పరీక్షలు

**- పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి...**
**- ఎంఈఓ శోభారాణి**

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలో శనివారం నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతాయని, ఈ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మండల విద్యాధికారి ఎస్. శోభారాణి తెలియజేశారు. మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీణవంక పరీక్షా కేంద్రంలో 125 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చల్లూరు పరీక్ష కేంద్రంలో 107 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఘన్ముకుల పరీక్ష కేంద్రంలో 84 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని అన్నారు. మొత్తం 36 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరవుతారని ఆమె తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరాల నిఘాలో పరీక్షలు నిర్వహించబడుచున్నవని పేర్కొన్నారు.

## నేడు పలు గ్రామాల్లో విద్యుత్ నిలిపివేత

**సూర్య, వీణవంక**

వీణవంక, పోతిరెడ్డిపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో నెలవారీ నిర్వహణ, అత్యవసర మరమ్మతుల కారణంగా శనివారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుంది. సాయంత్రం 4 గంటల నుండి 5.30 గంటల వరకు వీణవంక, నర్సింగాపూర్, లక్ష్మక్కపల్లి, రెడ్డిపల్లి, బ్రాహ్మణపల్లి, శ్రీరాములపేట, కొత్తపల్లి, అచ్చంపల్లి, కొండపాక, హిమ్మత్ నగర్, పోతిరెడ్డిపల్లి గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని అధికారులు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు ఈ సమయాన్ని గమనించి, విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని విద్యుత్ అధికారులు కోరారు.

## ఉపసర్పంచ్‌ని పరామర్శించిన శివసేన సభ్యులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం సిద్దిపల్లె ఉప సర్పంచ్ కొత్తపల్లి సతీష్–రవళి అమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని శివసేన సభ్యులు పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరతలేదు..

**- ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దు.. - యధావిధిగానే సరఫరా జరుగుతుంది..**

**- సిలిండర్లను బ్లాక్ లో విక్రయిస్తే కఠిన చర్యలు..- జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా**

సూర్య కరీంనగర్ ప్రతినిధి

జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సిలిండర్లకు సంబంధించి ఎలాంటి కొరత లేదని ప్రజలు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం చేశారు. జిల్లాలో గ్యాస్ కు నిలువలు సరిపడా ఉన్నాయని పేర్కొన్నారు. యధావిధిగా సరఫరా జరుగుతూనే ఉందని తెలిపారు. శుక్రవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో గ్యాస్ సరఫరాపై పోలీసు సివిల్ సప్లై, రవాణా, విద్య ఆరోగ్య శాఖ తోపాటు ఇతర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిస్థితులను అధికారులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.. గ్యాస్ సిలిండర్లకు సంబంధించి జిల్లాలో ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ళు గురుకులాలు పాఠశాలల్లో గ్యాస్ సరఫరా లో సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి హాస్టలు పాఠశాల గురుకులాలను సందర్శించి పరిస్థితిని తెలుసుకోవాలన్నారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటల్లో అవసరమయ్యే గ్యాస్ కు సంబంధించి వైద్యాధికారులు ప్రత్యేక పర్యవేక్షణ జరపాలన్నారు.. ఆస్పత్రుల్లో గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. వైద్య శాఖ అధికారులు ప్రత్యేకంగా




మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎవరైనా గ్యాస్ సిలిండర్ల ను కృత్రిమ కొరత సృష్టిస్తూ బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. పోలీసులు రవాణా శాఖ అధికారులు ఈ అంశంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. బ్లాక్లో విక్రయించకుండా పోలీస్ అధికారులు నిరంతరం నిఘా పెట్టాలని పేర్కొన్నారు. రాష్ట్ర పౌరసరఫరాలు సాగునీటి శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో గ్యాస్ సరఫరా పర్యవేక్షించేందుకు జిల్లా కలెక్టర్ చైర్మన్ డిస్టిక్ సివిల్ సప్లై ఆఫీసర్ కన్వీనర్ గా 12 మంది అధికారులతో కలిసి డిస్టిక్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కమిషనర్ ఆఫ్ పోలీస్, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్, డీఈవో, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్, బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్, ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎస్టీ డెవలప్మెంట్ ఆఫీసర్, అగ్రికల్చర్ ఆఫీసర్ డిస్టిక్, డిఎం అండ్ హెచ్ ఓ, సేల్స్ మేనేజర్ హెచ్పీసీఎల్ బిపిసిఎల్ ఎల్పిజి డీలర్స్ సభ్యులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు.. ఎప్పటికప్పుడు మానిటరింగ్ కమిటీ గ్యాస్ సరఫరా ఇబ్బందులపై పర్యవేక్షణ జరుపుతుందన్నారు. జిల్లా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం పకడ్బందీగా వ్యవహరించా లన్నారు. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ లను కమర్షియల్ గా వాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పౌరసరఫరాల అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. 12వ తేదీన జిల్లాలో కమర్షియల్ గా వాడుతున్న 39 డొమెస్టిక్ సిలిండర్ లను అధికారులు సీజ్ చేశారని తెలిపారు. అదేవిధంగా 15 కేసులు నమోదు చేశారని చెప్పారు. గ్యాస్ సరఫరా పై ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. యధావిధిగా విధిగా ఎప్పటిలాగానే గ్యాస్ సరఫరా జరుగుతుందని స్పష్టం చేశారు. గ్యాస్ సరఫరాలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 9154249727లో సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే లక్ష్మి కిరణ్ డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్ నర్సింగారావు డిసిపి వెంకట్ రమణ జిల్లా వైద్యాధికారి వెంకటరమణ జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీకాంత్ చక్రవర్తి వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్ ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్ల ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు బొమ్మ రాధా కిషన్ హరికృష్ణ రావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కొత్త కలెక్టరేట్ ను సుందరంగా తీర్చిదిద్దండి..

**- మిగిలిపోయిన పనులను సత్వరమే పూర్తి చేయండి..**

**- అధికారులకు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశం..**

**- కొత్త కలెక్టరేట్ పనుల పరిశీలన**

సూర్య కరీంనగర్ ప్రతినిధి



మిగిలిపోయిన పనులను సత్వరమే పూర్తి చేసి కొత్త కలెక్టరేట్ ను సుందరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కొత్త కలెక్టరేట్ ను సందర్శించి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనులకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. పనుల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టరేట్ మ్యాపును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫినిషింగ్ పనులు మిగిలి ఉన్న పనులు సత్వరమే పూర్తి చేసి కలెక్టరేట్ ను అత్యద్భుతంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రధాన గేటు నిర్మాణం ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు విద్యుత్ పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. ప్రతి అంతస్తులో ఎక్కడా ఎలాంటి పనులు పెండింగ్లో ఉంచవద్దన్నారు. వీటిపై ప్రత్యేక పర్యవేక్షణ జరిపి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి సరఫరా పైపులైను పనులు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. అన్ని పనులను సత్వరమే పూర్తి చేసి కలెక్టరేట్ ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు పనుల నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ ఆర్డీవో కే మహేశ్వర్ ఆర్ అండ్ బి ఈఈ నరసింహ చారి ఎలక్ట్రికల్ ఈఈ కమలేష్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లరి మూకల అదుపుపై పోలీసులకు ప్రత్యేక శిక్షణ

**- ఏఆర్, క్యూ ఆర్ టీ సిబ్బందికి మాబ్ ఆపరేషన్ డ్రిల్**

**- సీపీ గౌస్ ఆలం**

సూర్య కరీంనగర్ ప్రతినిధి



అల్లరి మూకలను సమర్థవంతంగా అదుపులోకి తీసుకురావడానికి కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఆర్మ్డ్ రిజర్వ్ (AR), క్విక్ రియాక్షన్ టీమ్ (QRT) సిబ్బందికి "మాబ్ ఆపరేషన్ డ్రిల్" పై ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. కరీంనగర్ బైపాస్ రోడ్డులోని కమిషనరేట్ శిక్షణ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అల్లర్లు జరిగే సమయంలో పోలీసులు అనుసరించాల్సిన వ్యూహాలు, లాఠీ డ్రిల్, గ్యాస్ గన్ వినియోగం, స్మోక్ గన్ ఫైరింగ్, 'వజ్ర' వాహనం వినియోగంపై ప్రత్యక్ష శిక్షణ ఇచ్చారు. ఆకస్మిక దాడుల సమయంలో స్వీయ రక్షణ పాటిస్తూ అల్లరి మూకలను ఎలా చెదరగొట్టాలో మాక్ డ్రిల్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ పోలీసుల ప్రధాన బాధ్యత అని, ఉద్రిక్త పరిస్థితుల్లో సంయమనంతో వ్యవహరిస్తూ చట్టబద్ధంగా అల్లర్లను అదుపు చేయాలని సూచించారు. నిరంతర సాధన ద్వారానే క్లిష్ట సమయాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించగలమన్నారు.
ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రజనీకాంత్, జానీమియా, కిరణ్ కుమార్, శ్రీధర్ రెడ్డి తదితర అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చైన్ స్నాచింగ్ కేసు ఛేదన

**- ఐదుగురు నిందితుల అరెస్ట్**

సూర్య కరీంనగర్

తిమ్మాపూర్ మండలంలో ఆర్ఎంపి వైద్యుడిపై దాడి చేసి చైన్ స్నాచింగ్కు పాల్పడిన కేసును పోలీసులు త్వరితగతిన ఛేదించారు. ఈ ఘటనలో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన స్విఫ్ట్ డిజైర్ కారు, ఒక తులం బంగారు గొలుసు, నాలుగు మొబైల్ ఫోన్లు, రూ.1,000 నగదు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన తమ్మనవేని కొమురయ్య (56) ఆర్ఎంపిగా పనిచేస్తున్నారు. నిందితులు జల్సాలకు అలవాటు పడి, డబ్బుల కోసం ఆయనను లక్ష్యంగా చేసుకున్నారు. మార్చి 11 రాత్రి కొమురయ్య నేదునూర్ నుంచి మోటార్ సైకిల్పై వస్తుండగా, కారులో వెంబడించి మామిడి తోట వద్ద అడ్డగించి కళ్ళలో కారం చల్లి మెడలోని బంగారు గొలుసు, నగదు దోచుకుని పరారయ్యారు. ఈ ఘటనపై సీపీ ఆదేశాల మేరకు ఏసీపీ విజయ్ కుమార్ పర్యవేక్షణలో తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్, పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మార్చి 13 ఉదయం ఇందిరానగర్ క్రాస్ రోడ్డు వద్ద తనిఖీల్లో అనుమానాస్పదంగా వచ్చిన కారును ఆపి తనిఖీ చేయగా నిందితులు పట్టుబడ్డారు. విచారణలో వారు కోహెడ మండలంలో ఒక కరెంటు మోటారు దొంగతనం చేసినట్లు కూడా ఒప్పుకున్నారు. అరెస్టయిన వారిలో పెనుగొండ అబినైజర్, పంబాల నాగరాజు (గుండ్లపల్లి), గుజ్జేటి మధువర్ధన్ (బొట్లవనపర్తి, పెద్దపల్లి జిల్లా), మాచర్ల రామ్ చరణ్ గౌడ్ (నుస్తులాపూర్) మరియు ఒక బాల నిందితుడు ఉన్నారు. ఈ కేసును ఛేదించిన ఏసీపీ విజయ్ కుమార్, సీఐ సదన్ కుమార్, ఎస్ఐ అన్వర్, కానిస్టేబుళ్లు రాఘవ, ఆకాష్, అనిల్ కుమార్లను పోలీస్ కమిషనర్ అభినందించారు.




## ఘనంగా మొల్ల జయంతి వేడుకలు

సూర్య కరీంనగర్



తెలంగాణ కుమ్మర సంఘం (880/2014) కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ అతుకూరి మొల్ల మాంబ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సంఘం రాష్ట్ర కోశాధికారి నమిలి కొండ ప్రభాకర్ మాట్లాడుతూ మొల్ల 16వ శతాబ్దంలోనే సంస్కృత రామాయణాన్ని సరళమైన తెలుగులో రచించిన తొలి మహిళా కవయిత్రిగా నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా కోరేపు లక్ష్మయ్య మాట్లాడుతూ మొల్ల జయంతి, వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో పాటు మొల్ల పేరుతో అవార్డులు, విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కుమ్మర సంఘం కరీంనగర్ జిల్లా బాధ్యులు రాధారపు శ్రీనివాస్, మల్లేష్, సదానందం, అంజలి, రేణుక, రవీందర్, శంకర్, శ్రీనివాస్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కవిత జన్మదిన వేడుకలు

సూర్య కరీంనగర్



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను కరీంనగర్లో తెలంగాణ జాగృతి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కవిత పేరుతో అర్చనలు నిర్వహించారు. అనంతరం పేదలకు అల్పాహారం పంపిణీ, కేక్ కటింగ్, స్వీట్స్ పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు. అలాగే వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాల్లో పండ్లు పంపిణీ చేసి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం కవిత చేస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. కార్యక్రమంలో శ్రీరాములు రమేష్, రంగరవేణి లక్ష్మణ్, అక్కం శివరాణి, బసవేణి రాజేందర్, మ్యాకల తిరుపతి, గుండేటి తిరుపతి, చంటి శ్రీనివాస్, గాలిపల్లి రత్నాకర్ చారి, జంగ అపర్ణ, పిన్నింటి సంగీత రెడ్డి, గర్శకుర్తి విద్యాసాగర్, ఎం.డి. సల్మా, పోన్నం శిరిష, అంజలి, పుసాల పవన్, లంక మనోజ్, మహమ్మద్ హుస్సేన్, ఎం.డి. యాకుబ్, రంగరవేణి ఆకాష్, హుస్నాబాద్ రాజ్ కుమార్, నవ్య తదితరులు పాల్గొన్నారు.

## టీజేఏ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కన్వీనర్గా రావుల సత్యనారాయణ

సూర్య కరీంనగర్



తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) కరీంనగర్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ గా రావుల సత్యనారాయణ ను నియమిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఆర్ గౌరీ ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుండి ఉమ్మడి జిల్లాలో యూనియన్ కార్యకలాపాలకు నాయకత్వం వహించనున్నట్లు ఆయన జారీ చేసిన నియామక పత్రంలో పేర్కొన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ ఉద్యమంలో చాలా సంవత్సరాలుగా రావుల సత్యనారాయణ చురుకుగా పాల్గొంటున్నారు. తన నియామకం పట్ల సత్యనారాయణ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తనను ఉమ్మడి జిల్లా కన్వీనర్ గా నియమించడం పట్ల అడ్వైజరీ కమిటీ చైర్మన్ ఉప్పల లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు రమణారావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బిజిగిరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎం ఆర్ గౌరీలకు, రాష్ట్ర నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్‌ఎస్‌ఎస్ క్యాంపులతో విద్యార్థుల్లో సేవా భావం

## - డాక్టర్ మనోహర్

**సూర్య, హుజురాబాద్ రూరల్**

విద్యార్థులకు ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరాల ద్వారా సేవా భావం అలబడుతుందని, సమాజం పట్ల అవగాహన పెరుగుతుందని ఎన్‌ఎస్‌ఎస్ యూనివర్సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ ఈ. మనోహర్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామంలో హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ల ప్రత్యేక శిబిరం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లకు సమాజం పట్ల అవగాహన పెరుగుతుందని, సమాజ మార్పు కోసం తాము




ఏం చేయాలో కొంత ఆలోచన పెరుగుతుందన్నారు. ఇలాంటి శిబిరాలలో పాల్గొన్న యువత దేశానికి ఉపయోగపడతారని అన్నారు. తాను ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ గా చేసిన పనులను ఆయన గుర్తు చేసుకున్నారు. మార్చి 20వ తారీఖున ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని జరుపుకోవాలని ఆయన విద్యార్థులను కోరారు. గ్రామ సర్పంచ్ ముషం సంగీత మాట్లాడుతూ... విద్యార్థులకు ఉపయోగపడే ఎలాంటి కార్యక్ర మాలకైనా తాము సహకారం అందిస్తామని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. ఇందిరా దేవి మాట్లాడుతూ... ఎన్‌ఎస్‌ఎస్ క్యాంపు విజయవంతం కావడం కోసం అందరి సహకారం తీసుకొని సక్సెస్ చేశారని అన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్, డాక్టర్ సరళ ఝాన్సీ రాణి మాట్లాడుతూ... ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం ప్రదీప్, పలువురు అధ్యాపకులు, ఉపాధ్యాయులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## నేటి నుండి ఎస్ ఎస్ సి వార్షిక పరీక్షలు

**సూర్య జమ్మికుంట**




జమ్మికుంట మండలంలో శనివారం నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమవుతున్నాయి ఈ పరీక్షల గాను మండలంలో ఆరు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి హేమలత తెలిపారు జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రభుత్వ బాలికల పాఠశాల ఆబాధి జమ్మికుంట హై స్కూల్ శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం ఎస్వీ ఇంగ్లీష్ మీడియం తో పాటు వావిలాల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఎంఈఓ తెలిపారు మండలం లో మొత్తం 1092 మంది విద్యార్థులు వార్షిక పరీక్షలు హాజరవుతున్నారని అందులో 381 మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతుండగా 711 మంది ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుతున్నారని ఆమె తెలిపారు

## కలం రత్న జాతీయ ఉత్తమ జర్నలిస్టు పురస్కారానికి గుడాల శ్రీనివాస్ గౌడ్ ఎంపిక

**- ఈనెల 26న హైదరాబాద్ రవీంద్రభారతిలో అవార్డు అందజేత**

**సూర్య గన్నేరువరం**



మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామానికి చెందిన దిశ దినపత్రిక మండల రిపోర్టర్ గుడాల శ్రీనివాస్ జర్నలిజంలో చేస్తున్న విశేష కృషికి గాను ఈ ఏడాది కలం రత్న జాతీయ ఉత్తమ జర్నలిస్టు అవార్డుకు ఎంపికైనట్లు వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపకులు వైద్యుల మధు కర్ ఒక ప్రకటనలో తెలిపారు . ఈనెల 26వ తేదీన హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో పురస్కారం అందజేస్తామని సంస్థ సభ్యులు సుమలత ,కొత్త రాజేష్ తదితరులు తెలిపారు .వసుంధర విజ్ఞాన వికాస మండలి 33 వ వార్షికోత్సవం సందర్భంగా వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన ప్రతిభావంతులకు పురస్కారాలను అందజేస్తున్నట్లు వారు తెలిపారు. కలం రత్న అవార్డు అందుకోబోతున్న దిశ రిపోర్టర్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డబ్ల్యూ జే ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడాల శ్రీనివాస్ గౌడ్ కు మండల ప్రెస్ క్లబ్ సభ్యులు అభినందనలు తెలిపారు.

## ముడపల్లిలో రైతులకు అవగాహన సధస్సు.

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం మూడపల్లి రైతు వేదికలో అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ చిలుక మల్లీశ్వరి అధ్యక్షతన భూసార ఫలితాల ఆధారంగా రసాయన ఎరువుల వినియోగం,ఆయిల్ ఫామ్,ప్రకృతి వ్యవసాయం, కూరగాయల సాగు మీద అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి డైరెక్టర్ బాణాల లావణ్య మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు వ్యవసాయ కళాశాల జిల్లెళ్ళ ప్రొఫెసర్ మధుకర్ స్థానిక ఏఈఓ ప్రవీణ్ , ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.







## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ వితరణ

**సూర్య మేడిపల్లి**

మేడిపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు శుక్రవారం రోజు పరీక్ష ప్యాడ్స్, స్టేషనరీ లను విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా నాగరాజు విద్యార్థులతో మాట్లాడుతూ నిన్ను నీవు నమ్ముకుంటే ఏ పరీక్షలోనైనా సులభంగా గెలవగలవని అన్నారు. విద్యార్థులు ఈ పరీక్షలో 100% తీర్ణత సాధించాలని కోరారు. విద్యార్థులందరికీ ఆల్ ద బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏనుగు రమేష్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ కుమార్ యాదవ్, డైరెక్టర్ బలగం రాజేష్, ఫ్యాక్స్ డైరెక్టర్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపురాజు రెడ్డి, మధుకర్, చందు, నవీన్, రాజేందర్, హనుమండ్ల అశోక్, శ్యామ్, మల్లేష్, శ్రీనివాస్, భూమేష్, రామస్వామి, సురేష్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోగాల నిర్ధారణలో ల్యాబ్ టెక్నీషియన్లు కీలక పాత్ర పోషిస్తారు.

**సూర్య,రాయికల్**



రోగాల నిర్ధారణలో ల్యాబ్ టెక్నీషియన్లు కీలకపాత్ర పోషిస్తారని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్ అన్నారు.శుక్రవారం అంతర్జాతీయ ల్యాబ్ టెక్నీషియన్ దినోత్సవం సందర్భంగా రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్లు మోసారపు సంతోష్,అందె రంజిత్,మోసారపు శ్రీధర్, మామిడాల ప్రణయ్,రియాన్ లను ఘనంగా సన్మానించారు.ల్యాబ్ టెక్నీషియన్లు ఆరోగ్య వ్యవస్థలో కనిపించని యోధులని వారి కృషి వల్లే రోగ నిర్ధారణ వేగంగా జరిగి అనేక ప్రాణాలు కాపాడుతున్నారన్నారు. సేవలను గుర్తిస్తూ అంతర్జాతీయ ల్యాబ్ టెక్నీషియన్ డే సందర్భంగా ల్యాబ్ టెక్నీషియన్లకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి బెక్కం తిరుపతి,డయాబెటిక్ కోఆర్డినేటర్ బత్తిని భూమయ్య,డీసీ మ్యాకల రమేష్,చార్టెర్డ్ ప్రెసిడెంట్ మోర హన్మాండ్లు, లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్, వాసం ప్రసాద్ ,ఆడెపు రాంప్రసాద్, సుధావేణి మురళి, తదితరులు పాల్గొన్నారు.

## 17న బేగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 17వ తేదీన ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి ఇల్లటం ప్రదీప్ తెలిపారు. ఈ శిబిరంలో వివిధ రంగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించనున్నారని తెలిపారు. ఈ శిబిరంలో ముఖ్యంగా గైనకాలజిస్ట్, పిల్లల వైద్య నిపుణులు (పెడియాట్రిక్స్), కంటి వైద్యులు (ఒప్తాల్మాలజిస్ట్), ఎముకల వైద్యులు (ఆర్థోపెడిక్), దంత వైద్యులు (డెంటల్), అలాగే జనరల్ మెడిసిన్ వైద్యులు సేవలు అందించనున్నారని తెలిపారు. గ్రామ ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను నిపుణులైన వైద్యులతో పరీక్షించుకునే అవకాశం కల్పించబడుతుందన్నారు. ప్రజలు ఎక్కువ సంఖ్యలో హాజరై ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని బేగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఇల్లటం ప్రదీప్ కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం.

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మండలం రాగినేడు సబ్ స్టేషన్ మరమ్మత్తుల దృష్ట్యా రాగినేడు, కనగర్తి, కాపులపల్లి, బ్రాహ్మణపల్లి, అందుగులపల్లి, కుర్మపల్లి గ్రామాలలో ఉదయం 9:30 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని సహాయక డివిజనల్ ఇంజనీర్ ఎం . ఆంజనేయ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## చింతలపల్లెలో ఉచిత పశు వైద్య శిబిరం

**సూర్య, శంకరపట్నం:**



శంకరపట్నం మండలం చింతలపల్లె గ్రామంలో గురువారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చింతల లావణ్య - శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. మొలంగూర్ పశు వైద్యశాల అధికారి వి. మాధవ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో పాడి పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... పాడి పశువుల పెంపకం కుటుంబాల ఆర్థికాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ప్రతి ఇంట్లో కనీసం ఒక పాడి పశువు ఉంటే కుటుంబాలకు ఆదాయంతో పాటు పోషకాహారం కూడా లభిస్తుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, రైతులు పాడి పశువుల పెంపకాన్ని ప్రోత్సహించాలని ఆమె కోరారు. శిబిరంలో పశువులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జి. రణధీర్ రెడ్డి, సిబ్బంది, పాడి పశువుల పెంపకదారులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మొల్ల జయంతి వేడుకలు

**సూర్య, వీణవంక**



కుమ్మర కుల ఆడపడుచు, తెలుగులో రామాయణాన్ని రచించిన తొలి కవయిత్రి మొల్లమాంబ 586 వ జయంతిని వీణవంక మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీణవంక మండల కుమ్మర సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ప్రారంభించి మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకుంటూ ఆమె సాహిత్య సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి వీణవంక మండలంలోని కుమ్మర కుల బాంధవులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అలాగే స్థానిక ఎన్నికల్లో వార్డు మెంబర్లుగా, ఉప సర్పంచులుగా, సర్పంచులుగా విజయం సాధించిన కుమ్మరి కుల మిత్రులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల కుమ్మర సంఘం మండల అధ్యక్షుడు మందారపు నరేష్, శాలివాహన సంఘం అధ్యక్షులు మందారపు నరేష్, రాజేందర్, మొండయ్య, రమేష్, మందారపు మహేష్, సుమన్, నవీన్, తిరుపతి, కుమార్, శ్రీను, లింగస్వామి, రాజయ్య, అశోక్, శాలివాహన సంఘ కుల బంధువులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పరిశుభ్రమైన గ్రామం -- ఆరోగ్యవంతమైన జీవితం

**- సర్పంచ్ తొగరు శ్రీనివాస్**

**సూర్య జూలపల్లి**



పరిశుభ్రమైన గ్రామం - ఆరోగ్యవంతమైన జీవితమని పెద్దాపూర్ సర్పంచ్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు తొగరు శ్రీనివాస్ అన్నారు.మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో స్వచ్ఛ శుక్రవారం కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయితీ పాలకవర్గం పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ తొగరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలోని వీధుల్లో తిరుగుతూ ప్రజలకు పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి అవసరాలకు వాడిన మురుగు నీటిని తప్పనిసరిగా ఇంకుడు గుంతల్లోకి మాత్రమే పంపించాలని, రోడ్లపైకి వదలరాదని సూచించారు. అలాగే వాడని పాత్రలు, టైర్లు, డబ్బాలు వంటి వస్తువుల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. అలాంటి నీటి నిల్వల వల్ల దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని గ్రామస్థులను హెచ్చరించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జెల్ల కనుకయ్య, గ్రామ కార్యదర్శి తీగల సతీష్, వార్డు సభ్యులు తీగల అశోక్,నల్లల లావణ్య,రంగు చంద్రకళ, పెసరు లచ్చయ్య, భైర మల్లమ్మ, షాహీన్, కళ్లెపెల్లి పోచాలు, స్వామి,మహేందర్, అంగన్వాడీ సిబ్బంది, సిఏలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# పెద్దపల్లి

శనివారం 14 మార్చి 2026 7


# మత్తు పదార్థాలకు దూరంగా ఉంటేనే యువతకు మంచి భవిష్యత్తు

## - మత్తు పదార్థాలకు 'నో' చెప్పండి - రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**సూర్య-గోదావరిఖని**



యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటేనే ఆరోగ్యకరమైన జీవితం, మంచి భవిష్యత్తు సాధ్య మవుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు.ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అవగాహన కార్య క్రమంలో ఆయన విద్యార్థులకు డ్రగ్స్ ప్రమాదా లు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై పలు సూచ నలు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడు తూ విద్యార్థుల్లో అపారమైన శక్తి, ఉత్సాహం ఉందని, ఆ శక్తిని సరైన దిశలో వినియోగించు కోవాలని సూచించారు. క్రీడలు, చదువు, సమాజ అభివృద్ధి కోసం యువత తమ శక్తిని వినియో గిస్తే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని తెలి పారు. ఈ వయస్సులో శారీరకంగా, మానసికం గా ఎక్కువ శక్తి ఉంటుందని, ఆ శక్తిని మత్తు పదార్థాల వైపు మళ్లిస్తే ఆరోగ్యం దెబ్బతిని జీవితమే ప్రమాదంలో పడుతుందని హెచ్చరిం చారు. మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా దూరం పెట్టాలని, అలాంటి అలవాట్లు ఉన్నవా రిని ముందుగా మార్చే ప్రయత్నం చేయాలని, మార్పు రాకపోతే పోలీసులకు సమాచారం ఇవ్వా లని చెప్పారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగంపై పోలీసులు కఠిన చర్యలు తీసు కుంటారని స్పష్టం చేశారు.అలాగే రోడ్డు ప్రమా దాలు ఎక్కువగా యువతలోనే జరుగుతున్నా యని, కొన్ని నివేదికల ప్రకారం రోడ్డు ప్రమాదా ల్లో 60 నుంచి 70 శాతం వరకు యువకులే బాధితులవుతున్నారని తెలిపారు. వాహనం నడి పేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీటుబెల్ట్ ఉపయో గించాలని సూచించారు. ఎప్పుడూ రహదారి ఎడమ వైపునే ప్రయాణించాలని, భారీ వాహనా లను దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదాలకు ప్రధాన కారణమని హెచ్చరించారు.సైబర్ నేరాల విషయంలో కూడా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, ఓటీపీలు అడగడం, అనుమానాస్పద లింకులు పంపించడం వంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. గతంలో అపరి చితులు ఇచ్చే చాక్లెట్‌లను తీసుకోవద్దని చెప్పేవా రని, ఇప్పుడు అదే మోసం మొబైల్ ఫోన్ ద్వారా లింకులు, మెసేజ్‌ల రూపంలో జరుగుతోందని వివరించారు. మొబైల్ ఫోన్‌ను బాధ్యతాయుతం గా ఉపయోగించుకుంటేనే సైబర్ నేరాల నుంచి రక్షణ పొందగలమని తెలిపారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు 'నో' చెప్పాలని సీపీ కోరారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల విని యోగం వల్ల కలిగే అనర్థాలపై పోలీస్ కళాబృం దం పాటల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించింది. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ డ్రగ్స్ వినియోగాన్ని నిరోధించేందుకు ప్రతిజ్ఞ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పెద్ద పల్లి డీసీపీ రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర రావు, వన్‌టౌన్ ఎస్ఐలు రమేష్, అనూష, పోలీస్ సిబ్బంది, 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మండలం కేంద్రంలో పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

## - ఎంఈఓ నరేంద్ర చారి

**సూర్య-ఎలిగేడు**



ఎలిగేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ZPHS) ఎలిగేడు నాజ పరీక్షా కేంద్రంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మండల విద్యాశాఖాధికారి నరేంద్ర చారి తెలి పారు.శనివారం నుండి ప్రారంభమయ్యే పరీక్షలు వచ్చే నెల 13వ తేదీ వరకు కొనసాగనున్నాయని ఆయన పేర్కొన్నారు. పరీక్షలు ప్రతిరోజూ ఉద యం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించబడతాయి. అయితే ఫిజికల్ సైన్స్ మరియు బయోలాజికల్ సైన్స్ పరీక్షలు ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకు జరుగుతాయని తెలిపారు.పరీక్షల షెడ్యూ ల్ ప్రకారం మార్చి 14న తెలుగు, మార్చి 18న హిందీ, మార్చి 23న ఇంగ్లీష్, మార్చి 28న గణితం, ఏప్రిల్ 2న ఫిజికల్ సైన్స్, ఏప్రిల్ 7న బయోలా జికల్ సైన్స్, ఏప్రిల్ 13న సాంఘిక శాస్త్రం పరీక్షలు నిర్వహించబ డతాయని చెప్పారు. విద్యార్థులు ఉదయం 9 గంటల లోపే హాల్ టికెట్, కంపాస్ బాక్స్, పెన్స్, పెన్సిల్స్, ఎరైజర్స్‌తో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.సెల్ ఫోన్లు, డిజిటల్ వాచీలు, ఇయర్ ఫోన్లు వంటి ఎలక్ట్రానిక్ పరిక రాలను పరీక్ష కేంద్రానికి అనుమతించబోమని తెలిపారు.ఈ పరీక్ష కేంద్రంలో సుల్తాన్‌పూర్, ఎలిగేడు, ధూళికట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలల నుండి మొత్తం 66 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో 40 మంది బాలురు, 26 మంది బాలిక లు ఉన్నారు.పరీక్షల నిర్వహణకు జూలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురకు చెందిన ఎస్. లక్ష్మణ్‌ను చీఫ్ సూపరింటెండెంట్‌గా, తెలుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు సంజీవరెడ్డిని డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా నియమించారు. మొత్తం మూడు గదుల్లో ఒక్కో గదిలో 24 మంది విద్యా ర్థులు చొప్పున పరీక్షలు నిర్వహించనున్నట్లు విద్యాశాఖాధికారి నరేంద్ర చారి తెలిపారు.

## ప్రశాంత వాతావరణంలో
# పరీక్షలు రాసేలా చూడాలి

## - మండల విద్యాధికారి ఎన్. హరి ప్రసాద్

**సూర్య ముత్తారం**

నేటి నుంచి జరుగనున్న పదవ తరగతి పరీక్షలను విద్యార్థులు ఒత్తిడి లేకుండా, ప్రశాంత వాతావరణంలో రాసేలా చూడాలని మండల విద్యాధికారి ఎన్. హరి ప్రసాద్ సూచించారు. ముత్తారం మండలం లోని దర్యాపూర్ పరీక్షా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన సమీక్షా సమావే శంలో ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల ఉత్తమ ఫలితాల సాధన కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పరీక్షా కేంద్రంలో 233 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. 9.00 గంటల నుండే పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తామని, విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఉదయం 8:45 గంటల కంటే ముందుగానే చేరుకో వాలన్నారు. నిబంధనలను అతిక్రమించి 9.35 గంటల తర్వాత వచ్చే విద్యార్థులకు ప్రవేశం ఉండదని హెచ్చరించారు. పరీక్షా కేంద్రంలో ఎలక్ట్రానిక్ పరికరాలకు తావులేదని, నిబంధనలను అందరూ పాటిం చాలని కోరారు. ఉపాధ్యాయులు విద్యా ర్థులకు మార్గనిర్దేశం చేస్తూ, అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పకడ్బందీగా పరీక్షలు పూర్తి చేయాలని పేర్కొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం...

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని కొత్త పల్లి గ్రామంలో సర్పంచ్ పేర్మ రిబ్కా సంతోష్ శుక్రవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిం చారు. ఈ సంద ర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారం తో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుండి 5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. ప్రజాపాలనలో 99 రోజుల ప్రగతి ప్రణాళికలో గ్రామ సమస్యలు ప్రజల భాగస్వామ్యంతో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శిలారపు శ్రీనివాస్, వార్డు సభ్యులు పేర్మ రాజమ్మ, పేర్మ రాజేం దర్, మెట్టు రాజేందర్, కలవేన సతీష్, కాంగ్రెస్ నాయకులు ఎలా బోతారం శంకర్, తాటిపాముల నరసయ్య, కనుకుంట్ల మల్లయ్య, జోగు రాజయ్య, నాగరాజు, అనిల్, నరేష్, జోగు శ్రీనివాస్, జయరాజ్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలి

## - డీఆర్డీవో కాళిందిని

**సూర్య - పెద్దపల్లి రూరల్**



ఉపాధి హామీ పథకంలో పెండింగ్ పనులను సకాలంలో పూర్తి చేయా లని డీఆర్డీవో కాళిందిని ఆదేశించారు.మండల పరిషత్ కార్యాలయంను శుక్రవారం ఆక స్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు మార్చి 31 లోపు 30 శాతంపైన పూర్తి అయిన పనులు పూర్తి చేయాలని అన్నారు. ఎంఎన్ఆర్జిఎస్ ఏప్రిల్ నుండి వి బి జి రామ్ జీ కేంద్రం ప్రభుత్వం అమలు నేపథ్యంలో సిబ్బంది పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొప్పుల శ్రీనివాస్, ఏపీవో రమేష్ బాబు, జె ఈ రాజయ్య,టీఏలు సురేష్,దివ్య,రమేష్,సిఓ సుజాత పాల్గొన్నారు.

# తెలంగాణ క్రీడా పాఠశాలలో
# 4వ తరగతి ప్రవేశం కొరకు ఎంపిక పోటీలు

## - క్రీడా పాఠశాలలు ఆటలతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తాయి
## - ఎంఈఓ సిరిమల్ల మహేష్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు 2026-27 సంవత్సరానికి గాను స్పోర్ట్స్ స్కూల్ హాకింపేట, కరీంనగర్ మరియు ఆదిలాబాద్ క్రీడా పాఠశాలల నందు 4వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్రవేశం కొరకు కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మార్చి 19న ఎంపికలు నిర్వహించబడు నని శ్రీరాంపూర్ మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మాట్లాడుతూ ఆన్ లైన్ లో అప్లై చేసిన విద్యార్థిని విద్యార్థులు సరైన డాక్యుమెంట్స్ తో మార్చి 19వ తేదీన ఉదయం 7 గంటలకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శ్రీరాంపూర్ లో రిపోర్ట్ చేయాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండ ల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు బండి కుమారస్వామి, ప్రశాంత్ రెడ్డి, దుర్గా ప్రసాద్, కృష్ణ వేణి, నజీంలు పాల్గొనడం జరిగింది.

# రత్నాపూర్ సర్పంచ్‌కు సన్మానం

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నా పూర్ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావును వ్యవసాయ శాఖ, ఐకెపి అధికారులు సన్మానిం చారు. రైతు వేదికలో జరిగిన సమావేశంలో మంథని వ్యవసాయ శాఖ సంచాలకులు నరసింహుల అంజని, ఐకెపి ఏపిఎం పద్మ, మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్, ఏఈఓ లు గుడికందుల అరవింద్, వేల్పుల నవీన్ సన్మానించారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణి...

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని కొత్తపల్లి ప్రభు త్వ ఉన్నత పాఠ శాలలో 10వ తరగతి చదువు తున్న 25 మంది విద్యార్థులకు పేర్మ అవినాష్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్స్ మరియు స్కేల్, పెన్స్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా అవినాష్ మాట్లా డుతూ ఈ సంవత్సరం 500 మార్కులు వచ్చిన విద్యార్థుల అందరికీ ఒక్కొ క్కరికి 2000/- రూపాయిల బహుమతి అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్ర మంలో స్కూల్ చైర్మన్ సబ్బు రాజకుమారి, స్కూల్ హెడ్ మాస్టర్ మాధురి ఉపాధ్యాయులు, విద్యార్థి నాయకులు బాలసాని క్రాంతి లెనిన్, వార్డు సభ్యు లు మెట్టు రాజేందర్, పేరుక రాజేందర్, జునువల శ్రీను, కనుకుంట్ల సత్తయ్య, సబ్బు సతీష్, తాటిపాముల నర్సయ్య. బైరి సతీష్ పాల్గొన్నారు.

# నేడు కరీంనగర్ నుండి కొండగట్టుదాకా "అంజన్న ఆశీర్వాద యాత్ర"

**సూర్య కరీంనగర్**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నేడు (శనివారం) ఉదయం ప్రారంభించే "అంజన్న ఆశీర్వాద యాత్ర" లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని భారతీయ జనతా పార్టీ పక్షాన నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, మేయర్, డిప్యూటీ మేయర్ సహా ఆ పార్టీ ప్రజాప్రతినిధులంతా పాల్గొననున్నారు. రేపు ఉదయం 7 గంటలకు వీరంతా కరీంనగర్ లోని మహాశక్తి ఆలయం వద్దకు చేరుకుంటారు. బీజేపీ పక్షాన కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో నూతనంగా ఎన్నికైన బీజేపీ సర్పంచులు 108 మంది, 450 మంది వార్డు సభ్యులు, 54 మంది కార్పొరేటర్లు, కౌన్సిలర్లు ఉన్నారు. వీరంతా బండి సంజయ్ తో కలిసి అడుగులో అడుగు వేసుకుంటూ పాదయాత్ర చేసేందుకు సిద్ధమవుతున్నారు. మరోవైపు వేలాది మంది కాషాయ కర్తలు, భక్తమండళ్లు, స్వచ్ఛంద సంస్థలు, హనుమాన్ భక్తులు భారీ ఎత్తున బండి సంజయ్ తో కలిసి కరీంనగర్ నుండి కొండగట్టు వరకు పాదయాత్ర చేసేందుకు సమాయత్తమవుతున్నారు. బీజేపీ పోలింగ్ బూత్ సభ్యుల నుండి పార్టీ రాష్ట్ర నాయకుల వరకు ప్రతి ఒక్కరూ ఈ పాదయాత్రలో పాల్గొంటున్నారు. మరోవైపు అంజన్న ఆశీర్వాద యాత్ర నేపథ్యంలో కరీంనగర్ అంతా కాషాయ మయమైంది. బండి సంజయ్ చేపట్టిన 'అంజన్న ఆశీర్వాద యాత్ర"కు వచ్చే వారికి స్వాగతం పలుకుతూ భారీ ఎత్తున ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున అలంకరణ చేస్తున్నారు. మరోవైపు ఎండాకాలం ప్రారంభం కావడం... కరీంనగర్ లో 37 నుండి 40 డిగ్రీల సెల్సియస్ మేరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేస్తున్న నేపథ్యంలో.... పాదయాత్రలో పాల్గొనే వారికి అవసరమైన మంచి నీళ్లు, మజ్జిగ వంటి పానియాలను దారి పొడవునా అందుబాటులో ఉంచేందుకు బీజేపీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నాయి. వీరితోపాటు స్వచ్ఛంద సంస్థలు, భక్తమండళ్ల నిర్వాహకులు సైతం స్వచ్ఛందంగా ఈ పాదయాత్రలో పాల్గొనే వారికి పులిహోర, మజ్జిగ, మంచినీటి ప్యాకెట్లను అందుబాటులో ఉంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధానంగా 10వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలు జరుగుతున్నందున....పాదయాత్ర సందర్భంలో రోడ్డుపై ట్రాఫిక్ జాం కాకుండా క్రమశిక్షణతో నడుస్తూ అంజన్న ఆశీర్వాద యాత్రను విజయవంతం చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కాషాయ శ్రేణులను కోరారు. ఈ విషయంలో పోలీసులకు సహకరించాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా ఆధ్యాత్మిక భావన పెంపొందించేలా ఈ యాత్ర కొనసాగుతుందని, ప్రతి ఒక్కరూ హాజరై "అంజన్న ఆశీర్వాద యాత్ర"ను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# వైద్యమో.. రామచంద్రా..

**(మొదటి పేజీ తరువాయి)**

పలికింది వైద్య సేవలు కాదు.. సిబ్బంది చీత్కారాలు. గత 45 రోజులుగా గైనకాలజిస్ట్ అందుబాటులో లేరన్న వంకతో అడ్మిట్ చేసుకోవడానికి డ్యూటీలో ఉన్న నర్సు నిరాకరించారు. కనీసం పక్కనే ఉన్న సిరిసిల్ల ఆసుపత్రికి వెళ్లడానికైనా రిఫర్ లెటర్ ఇవ్వాలని 108 సిబ్బంది ప్రాధేయపడినా, ఆ నర్సు కనికరించలేదు. పైగా డ్యూటీలో ఉండి బాధ్యత మరిచి, అంబులెన్స్ సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించారు. "డాక్టర్ ఎందుకు లేరని నన్ను అడుగుతారేంటి? రేపు పొద్దున్నే వచ్చి సూపరింటెండెంట్‌ని అడగండి" అంటూ నిర్లక్ష్యంగా సమాధానమిచ్చి చేతులు దులపుకున్నారు. అత్యవసర సమయంలో చేతిలో చిల్లిగవ్వ లేక, బిడ్డ ప్రాణం ఏమవుతుందోనన్న భయంతో ఆ గర్భిణీ తండ్రి కన్నీరు మున్నీరయ్యారు. చివరకు దిక్కుతోచని స్థితిలో





బాధితురాలిని సిరిసిల్ల ఆసుపత్రికి తరలించారు.

**- ఆసుపత్రి నిర్వాకంపై విమర్శల వెల్లువ**

ఈ అమానవీయ సంఘటనతో వేములవాడ ఏరియా ఆసుపత్రిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తక్షణమే ఏరియా ఆసుపత్రిలో అత్యవసర వేళ గైనకాలజిస్ట్ సేవలు అందుబాటు ఉంచాలని బాధిత కుటుంబంతో పాటు స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆసుపత్రి సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించాలని, నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలని డిమాండ్ చేస్తున్నారు. ఆసుపత్రిపై అధికార పార్టీ నాయకత్వం, అధికార యంత్రాంగం దృష్టి సారించి, ప్రజలకు అత్యవసర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**- వైద్యులు 'ప్రైవేట్' బిజీ**

ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కొంతమంది వైద్యులు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఎక్కువ సమయం గడపడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో తగినంత మంది వైద్యులను నియమించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# కరీంనగర్ పీటీసీలో ఘనంగా కానిస్టేబుళ్ల దీక్షాంత పరేడ్

## - 99 మంది నూతన కానిస్టేబుళ్లు శిక్షణ పూర్తి - ముఖ్య అతిథిగా సీపీ గౌష్ ఆలం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ (పీటీసీ)లో 99 మంది నూతన కానిస్టేబుళ్ల దీక్షాంత పరేడ్ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై గౌరవ వందనం స్వీకరించారు. పీటీసీ ప్రిన్సిపాల్ ఎం. పిచ్చయ్య సీపీకి పూలమొక్కను అందజేసి స్వాగతం పలికారు. గత సంవత్సరం జూన్ 16న ప్రారంభమైన తొమ్మిది నెలల బేసిక్ ఇండక్షన్ శిక్షణను 99 మంది శిక్షణార్థులు విజయవంతంగా పూర్తి చేశారు. వీరిలో సివిల్ 25 మంది, ఆర్మ్డ్ రిజర్వ్ 13 మంది, తెలంగాణ స్పెషల్ పోలీస్ 55 మంది, ఎస్‌పీఎఫ్, పీటీఓ, ఐటీ అండ్ సీ విభాగాలకు చెందిన 6 మంది ఉన్నారు. మొత్తం 27 మంది మహిళా కానిస్టేబుళ్లు కూడా శిక్షణ పూర్తి చేశారు. శిక్షణలో భాగంగా నూతన చట్టాలు (దీచీూ, దీచీూూ, దీూూ), వివిధ యాక్టులు, ఫోరెన్సిక్ సైన్స్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, వెపన్ హ్యాండ్లింగ్, ఫైరింగ్, డ్రిల్, యోగా, కరాటే వంటి అంశాలపై సమగ్ర శిక్షణ ఇచ్చారు. అలాగే మానసిక ఒత్తిడి నియంత్రణ, ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, సైబర్ నేరాలపై కూడా అవగాహన కల్పించారు. శిక్షణలో ప్రతిభ




కనబరిచిన వారికి సీపీ గౌష్ ఆలం జ్ఞాపికలు అందజేశారు. బెస్ట్ ఆల్ రౌండర్‌గా జి. రోహన్ (టీజీఎస్పీ, వరంగల్), బెస్ట్ ఇండోర్ టాపర్‌గా టి. అఖిల (సివిల్, నారాయణపేట), బెస్ట్ అవుట్‌డోర్‌గా బి. సురేష్ (ఏఆర్, మహబూబాబాద్), బెస్ట్ ఫైరర్‌గా బి. మహేష్ (టీజీఎస్పీ, కొమురం భీం ఆసిఫాబాద్) ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రజలకు సేవ చేయాలని, సైబర్ నేరాలను అరికట్టడంలో చురుకుగా పనిచేయాలని నూతన కానిస్టేబుళ్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పీటీసీ వైస్ ప్రిన్సిపాల్ మహేష్, డీఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఇబ్బందులు లేకుండా

# గ్యాస్ సిలిండర్ల నిల్వలు

**(మొదటి పేజీ తరువాయి)**




సాగులో భాగంగా వరి, మొక్కజొన్న, కూరగాయల పంటలు సాగు చేస్తున్నారని, ఈ క్రమంలో రైతులకు ఇబ్బందులు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పంట మార్పిడి విధానంలో భాగంగా వాణిజ్య, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఆయిల్ ఫామ్ సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని, ఆ దిశగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులకు పంటల సాగుకు అవసరమైన మెలకువలను అందించి పంట దిగుబడి పెంపొందించేలా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఎల్ పి జి సిలిండర్లపై మీడియాలో వచ్చే ప్రతికూల వార్తలపై జిల్లాల కలెక్టర్లు వెంటనే స్పందించాలని తెలిపారు. రబీ సీజన్ ధాన్యం కొనుగోలుపై ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, అవసరమైన గోనె సంచుల నిల్వలు, గోదాముల వివరాలు సమర్పించాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో శాఖల వారీగా చేపట్టే కార్యక్రమాలపై ప్రతిరోజు సమీక్షించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, పౌరసరఫరాల సంస్థ డిఎం రజనీ కాంత్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఎస్.ఎస్.సి. పరీక్షలు

**(మొదటి పేజీ తరువాయి)**

అధికారులు తెలిపారు.

**- హుజురాబాద్ మండలంలో 4 పరీక్ష కేంద్రాలు...**



హుజురాబాద్ మండలంలో పదవ తరగతి పరీక్ష రాయబోయే విద్యార్థుల కోసం నాలుగు పరీక్ష కేంద్రాలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని హుజురా బాద్ ఎంఈఓ వి. శ్రీనివాస్ తెలిపారు. హుజురాబాద్ పట్టణంలో బాలికల పాఠశాల, బాలుర పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు చెల్పూర్ లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఉన్నాయి. హుజురాబాద్ మండలంలో ఈ పరీక్షా కేంద్రాలకు 41 మంది ఇన్విజి లేటర్లను నియమించినట్లు ఆయన తెలిపారు. పరీక్షలు రాయబోయే విద్యార్థులు అరగంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, అప్పుడు ఎలాంటి ఒత్తిడి విద్యార్థి పై ఉండదని అన్నారు. ఐదు నిమిషాల గ్రేస్ పీరియడ్ ఇవ్వడం జరుగుతుందని, కానీ తప్పనిసరి పరిస్థితుల్లో దానిని వాడుకోవాలని అన్నారు. పరీక్షకు అరగంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకుంటే... విద్యార్థి ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ఉంటాడని ఆయన అన్నారు. పరీక్ష కేంద్రానికి సెల్ ఫోన్ గాని, ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించడం జరగదని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రానికి 100 మీటర్ల దూరం వరకు ఎలాంటి జిరాక్స్ సెంటర్లు తీసి ఉండరాదని అన్నారు.

# గమ్యం.. గందరగోళం..!

**(మొదటి పేజీ తరువాయి)**

తెలియక గంటల తరబడి బస్టాండ్‌లలో వేచి చూడాల్సి వస్తుంది. యాప్‌లో సూచించే సమయానికి, వాస్తవంగా బస్సు వచ్చే సమయానికి పొంతన ఉండటం లేదు. ఐదు నిమిషాల్లో వస్తుంది అని యాప్‌లో చూపిస్తే, అరగంటైనా బస్సు జాడ ఉండటం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో, గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఈ గందరగోళం శాపంగా మారుతోంది. బస్సు వస్తుందన్న నమ్మకంతో వేచి ఉండి, చివరకు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. ఆఫీసులకు వెళ్లే సమయానికి బస్సులు రాకపోవడంతో హాజరుపై ప్రభావం పడుతోంది. పరీక్షలు, తరగతులకు వెళ్లే విద్యార్థులు బస్సుల గందరగోళంతో తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. సాంకేతిక లోపాలను వెంటనే సరిదిద్ది, జీపీఆర్ఎస్ వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. కేవలం యాప్‌లలో సమయం చూపడమే కాకుండా, బస్సులు సమయపాలన పాటించేలా చూడాలని, కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. అప్పుడే 'గమ్యం' సుఖమయం అవుతుందని సామాన్యులు ఆశిస్తున్నారు.

# ఫారెస్ట్ టెండర్లు నిబంధనలకు వ్యతిరేకంగా ఉందని సిఅండ్ఎండి కి ఫిర్యాదు



**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో ఫారెస్ట్ టెండర్లు నిబంధనలకు వ్యతిరేకంగా ఉందని సిఅండ్ఎండి బుద్ద ప్రకాష్ జ్యోతి కి సింగరేణి ఫారెస్ట్రీ డెవలప్మెంట్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సుంకర విజయ కుమార్ ఫిర్యాదు చేశారు. సింగరేణి వ్యాప్తంగా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నందు జరిగే టెండర్ల ప్రక్రియ మొత్తం కమిటీ అప్రూవల్ చేసిన మ్యానువల్ నిబంధనల ప్రకారం గా డైరెక్టర్ (పి.పి), ఎ.జి.యం (ఫారెస్ట్) అనుమతితో టెండర్ ప్రక్రియ పనులను చేయించుట, చేసిన పనులకు బిల్లులు ఇప్పించుట జరుగుతుందన్నారు. కానీ గత సంవత్సర కాలం నుండి జీఎం ఎన్విరా న్మెంట్/ జీఎం (ఫారెస్ట్) ఇంచార్జి అధికారి సైదులు, కార్పొరేట్ మేనేజర్ (ఫారెస్ట్) ఆర్.బి. దేవిడ్ అబిలాష్ ఇద్దరూ కలిసి కంపెనీ అప్రూవల్ మ్యానువల్ నిబంధనల ప్రకారం గా అనుభవజ్ఞులైన ఫారెస్ట్ కాంట్రాక్టర్లకు మాత్రమే టెండర్లను ఇవ్వవలసి ఉండగా, అట్టి నిబంధనలు ఎజిఎం (ఫారెస్ట్) సర్క్యులర్ ను సాకు చూపుతూ, వారి స్వంత వ్యక్తులకు టెండర్లు వచ్చే విధంగా పై అధికారులను తప్పుదోవ పట్టించి రూ.70 లక్షల నుంచి రూ.80 లక్షల విలువైన టెండర్ పనులను కూడా ఎలాంటి అనుభవం లేని, ఫారెస్ట్ పనులకు సంబంధం లేని వ్యక్తులు ఎవరైనా టెండర్ వేసేలా ఫారెస్ట్ టెండర్లను పిలుస్తున్నారని ఆరోపించారు.అందువలన అనుభవం లేని వారికి టెండర్లు రావడం వలన వాటి పరిస్థితి దయనీయంగా మారిందని, కావున అనుభవం లేని వారికి వచ్చిన ఏరియాలోని పనులను అధికారులు పరిశీలన చేసినచో అన్ని వివరాలు తెలుస్తాయని తెలిపారు. మేనేజర్ (ఫారెస్ట్) కార్పొరేట్ ఆర్.బి. దేవిడ్ అభిలాష్ ఏరియాలో పని చేసినప్పుడు మ్యానువల్ నిబంధనల ఉల్లంఘించారని, దీనికి ఉదాహరణగా రామగుండం రీజియన్ లో ఒక టెండర్ 10 శాతం టెండర్ రిజెక్ట్ అవగా అదే టెండర్ లో 2 శాతం టెండర్ ను మ్యానువల్ నిబంధనల ప్రకారం 2 శాతం నుంచి 10 శాతం కు తగ్గించి టెండర్ ను అప్రూవల్ చేయించాలి, కానీ అట్టి వాటిని పక్కకు పెట్టి 2 శాతం వేసిన కాంట్రాక్టర్ కు ఇప్పించే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. ఇంకా ఎన్నో మ్యానువల్ నిబంధనలను ఉల్లంఘించి పనులు చేశారన్నారు. కావున ఇట్టి వాటిని యాజమాన్యం సహృదయంతో పరిశీలన చేసి వీటన్నింటిపై పూర్తి విచారణ చేయించి, ఫారెస్ట్ మ్యానువల్ నిబంధనల ప్రకారం టెండర్లను పిలవాలని డిమాండ్ చేశారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

## - మృతుని ఒంటిపై రక్త గాయాలు!



**సూర్య-గోదావరిఖని:**

పట్టణంలోని అడ్డగుంటపల్లి మేకల మండి వద్ద శుక్రవారం తెల్లవారుజామున ఒక వ్యక్తి మృతి చెంది ఉన్న విషయాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మంచి ర్యాల జిల్లా జైపూర్ మండలం బెజ్జాల గ్రామానికి చెందిన బూడిది శ్రీనివాస్ (50) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీనివాస్ రామగుండం మున్సిపాలి టీలో రాక్ పిక్కర్గా పనిచేస్తూ జీవనం సాగించ వాడు. గోదావరిఖనిలో స్థిర నివాసం లేకపోవడ ంతో ఎక్కడ పడితే అక్కడే ఉండేవాడని తెలిపారు. సుమారు 11 సంవత్సరాల క్రితం భార్య విడిచిపెట్టి వెళ్లిపోవడంతో మద్యానికి బానిసై నిరాశ్రయంగా జీవిస్తున్నాడని సమాచారం. ఈ క్రమంలో అడ్డగుంటపల్లె ప్రాంతంలోని మేకల మండి వద్ద శుక్రవారం ఉదయం మద్యం సేవించిన అనంతరం ఒక వ్యక్తి స్పృహ లేకుండా పడివున్నట్లు స్థానికులు గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించగా అప్పటికే అతడు మృతి చెందినట్లు గుర్తించారు.మృతుడి బంధువుల వివరాలు సేకరించిన పోలీసులు మంథని మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన అతని చెల్లి బూడిది తిరుమలకు సమాచారం అందించారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా మృతుని ఒంటిపై రక్తపు గాయాలు ఉండడం చూస్తుంటే ఎవరైనా హత్య చేసి ఉంటారా లేక ఇంకేమైనా జరిగి ఉంటుందా అనే అనుమానాలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా ఈ మేకల మండి ప్రాంతంలో ఒక బెల్ట్ షాప్ అర్ధరాత్రి తర్వాత కూడా తెరచి ఉండడంతో అర్ధరాత్రి ఈ ప్రాంతంలో మద్యం సేవించే వారి సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. మద్యం మత్తులో జరిగిన గొడవ కారణంగానే శ్రీనివాస్ మృతి చెంది ఉంటాడని పలువురు భావిస్తున్నారు.

# పిల్లల భద్రతపై అప్రమత్తత అవసరం.

## - డ్రగ్స్ యువత భవిష్యత్తుకు ముప్పు. - పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి.

**సూర్య, యైటింక్లయిన్ కాలనీ**

రామగుండం మండలం 8వ కాలనీలో పిల్లల భద్రత, డ్రగ్స్ నియంత్రణ, సైబర్ నేరాలు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ అవగాహన కార్యక్రమం జరిగింది.గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ పర్యవేక్షణలో, గోదావరిఖని టూ టౌన్ సీఐ ఎన్. ప్రసాదరావు ఆధ్వర్యంలో ఎనిమిదవ కాలనీ ప్రజలు, పాఠశాల విద్యార్థులను ఒకేచోట సమీకరించి పిల్లల భద్రత, డ్రగ్స్ నియంత్రణ, సైబర్ నేరాలు అరైవ్ అలైవ్ కార్యక్రమం భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, ఎస్.పి. నాయక్ మహారాజ్ ప్రవచనకర్త హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ బి. రామ్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నదని పేర్కొన్నారు. యువత చెడు స్నేహాలు ప్రలోభాలకు లోనుకాకుండా తమ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు.ఒక్కసారి డ్రగ్స్కు బానిస అయితే ఆరోగ్యం, చదువు, కుటుంబ జీవితం తీవ్రంగా దెబ్బతింటాయని తెలిపారు. డ్రగ్స్ సమస్య కేవలం వ్యక్తిగత సమస్య మాత్రమే కాకుండా సమాజానికి కూడా ప్రమాదకరమని చెప్పారు. ఎవరైనా డ్రగ్స్ విక్రయం లేదా వినియోగం చేస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని డీసీపీ తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్లు, లింకులు, ఓటీపీలు ఎవరితోనూ పంచుకోకూడదని



హెచ్చరించారు.అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం, మితిమీరిన వేగంతో వాహనం నడపకపోవడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకపోవడం వంటి నియమాలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని 2 టౌన్ సీఐ ఎన్. ప్రసాదరావు, పోలీస్ స్టేషన్ సిబ్బంది సిహెచ్ రాజయ్య, ఎం. కనకయ్య, ఎం. పూర్ణచందర్, రాజ్ కుమార్, దేవేందర్ రావు, ఎం. శ్రీలత, న్యాతర శ్రీనివాస్, కళాబృందం సభ్యులు, శాంతినికేతన్ స్కూల్, స్పందన స్కూల్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు, మెప్మా సంఘం మహిళలు, ఏఎన్ఎంలు, 8వ కాలనీ ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# నానో ఎరువులపై అవగాహన.



**సూర్య - పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మండలం చీకురాయి రైతు వేదికలో ఇఫ్కో ఫర్టిలైజర్ కంపెనీ ఆధ్వర్యంలో నానో ఎరువుల వాడకంపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా కోపరేటివ్ అధికారి శ్రీ మాల ఆధ్వర్యంలో నానో యూరియా, డిఏపి గురించి పెద్దపల్లి జిల్లాలోని 20 కోపరేటివ్ సొసైటీల కార్యదర్శులకు, సేల్స్ మాన్లకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. రైతుకు నానో ఎరువులు వాడేలా ప్రోత్సహించాలని జిల్లా సహకార అధికారి శ్రీమాల సూచించారు.

# మహాత్మా నగర్లో ఘనంగా ఇఫ్తార్ విందు

## - ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి

**సూర్య, తిమ్మాపూర్**



రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ లోని మజీద్ లో శుక్రవారం బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ మాసం అత్యంత పవిత్రమైందని ప్రతి ఒక్కరిని సుఖసంతోషాలతో ఉంచాలని అల్లాను ప్రార్థిస్తున్నామన్నారు. శాంతికి రంజాన్ ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ పాశం అశోక్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు అడిచర్ల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ చక్కని రవీందర్, ఎల్ల అంజిరెడ్డి, గూడ తిరుపతి, బొబ్బిలి అఖిల్, మైనార్టీ సోదరులు అక్బర్, జావిద్,నజీర్,నౌమన్, జానీ, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

## - టోనీ

**సూర్య, తంగళ్లపల్లి**



కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని కాంగ్రెస్ తంగళ్లపల్లి మండల అధ్యక్షుడు టోనీ అన్నారు తంగళ్లపల్లి మండలం చిన్న లింగాపూర్ లో లబ్ధిదారులు అనసూయ, చంద్రయ్య ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఇచ్చిన కానుకను వారికి అందించారు. ఈ సందర్భంగా టోనీ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లతో ప్రతి పేదవాడి కళాశాకాం మైందన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం, కాంగ్రెస్ నాయకులు మునిగేల రాజు, మిరాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

**సూర్య, హుజురాబాద్**

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమములో భాగశీగా శుక్రవారం ఐదు వార్డుల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని 2,22,24,26 వ వార్డులలో మున్సిపల్ సిబ్బంది, కార్మికులు డ్రైనేజీలు శుభ్రం చేయడం, జెసిబి తో చెత్తా చెదారాన్ని తొలగించడం, వాటర్ ట్యాంక్ లను బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రం చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, వార్డు కౌన్సిలర్ సమీన్, కేసిరెడ్డి లావణ్య, వెంకటేశ్వర్లు, మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, ఇంజినీర్ ఎన్. సుధాకర్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ డి. కిరణ్, వార్డు అధికారులు, సానిటరీ జవాన్లు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# రామడుగులో నేడు విద్యుత్ కోతలకు అంతరాయం.

## - విద్యుత్ శాఖ ఏఈ కొమ్ము కమలేశ్వర్.

**సూర్య, రామడుగు**

నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎస్సి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఎస్ఎస్సి పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతున్నందున విద్యార్థుల పరీక్షల దృష్టిలో పెట్టుకుని విద్యుత్ సబ్స్టేషన్లో మెయింటెనెన్స్ సమయంలో మార్పు చేశామని విద్యుత్ శాఖ గుండిఏఈ కొమ్ము కమలేశ్వర్ తెలిపారు.మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది. షానగర్ గుండి సబ్ స్టేషన్లలో (మధ్యాహ్నం 03.00గంటల నుండి 05.00 గంటల వరకు) మరమ్మతులు ఉన్నందున సబ్ స్టేషన్ల నుండి గల గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఈ కమలేశ్వర్ తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు రైతులు వినియోగదారులు సహకరించాలని ఏఈ కమలేశ్వర్ తెలిపారు.

# అభివృద్దె ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం.

**- గ్రామాల అభివృద్దె కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. - ఓలాపూర్ లో అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న కంది తిరుపతిరెడ్డి.**

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామంలో శుక్రవారం ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ లో మంజూరైన 4లక్షల రూపాయల నిధులతో ప్రభుత్వ పాఠశాలలో కిచెన్ షెడ్ కు,6లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు గ్రామ పాలకవర్గ సభ్యులతో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు. అనంతరం చైర్మన్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరము పనిచేస్తుందని,ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని,ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని,పాఠశాలలో పిల్లల సంఖ్య పెంచేలా



తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను గ్రామ ప్రజాప్రతిధులను కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య పెంచితే ఎన్ని నిధులైన మంజూరు చేస్తానని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారని తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తుందని పేర్కొన్నారు.పాఠశాల విద్యార్థులకు త్రాగునీరు అందక ఇబ్బంది అవుతుందని సర్పంచ్ రమాదేవి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళగానే వెంటనే చేతిపంపును తొలగించి సింగిల్ ఫేస్ మోటర్ ను బిగించి విద్యార్థులకు త్రాగునీరు అందించడంతో విద్యార్థులు సర్పంచ్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్,గ్రామ సర్పంచ్ గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి,హౌసింగ్ ఏఈ విజయలక్ష్మి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుతుబుద్దీన్,ఉపసర్పంచ్ శంకరి స్వరూప,వార్డ్ సభ్యులు జెల్ల అజయ్,ఏంద్రా నారాయణ,దొడ్ల సుగుణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం నారాయణరెడ్డి,గట్టు ప్రశాంత్,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఏంద్రా అనిల్,వివో అధ్యక్షులు ఏంద్రా మహేశ్వరి,ఫీల్డ్ అసిస్టెంట్ కావ్వంపెల్లి రవి,మిషన్ భగీరథ ఉద్యోగి రాజయ్య చేతి పంప్ మెకానిక్ ఓదేల్,కావ్వంపెల్లి లక్ష్మణ్,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీలో పోషకాహారంపై అవగాహన

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం మామిడిపల్లి అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పోషకాహార మిషన్ కార్యక్రమం నిర్వహించారు. 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా వేములవాడ సీడీపీఓ ఆధ్వర్యంలో గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి పథకం కింద 11 మంది సభ్యులతో అంగన్వాడి సెంటర్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గర్భవతులకు శ్రీమంతాలు, ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ పవిత్ర, సూపర్వైజర్ గంగాలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడి టీచర్లు సునీత, స్వప్న, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘ భవనానికి భూమిపూజ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం ధర్మారం లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజూరైనా మహి ళా సంఘ భవనానికి శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. రూ.10 లక్షల వ్యయంతో ఈ భవనం నిర్మించనున్నట్లు తెలిపారు. భవనం నిర్మాణంతో మహిళా సంఘాల సమావేశాలు, కార్యక్రమాలకు సౌకర్యం కలగనుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మిర్యాలకార్ బాలాజీ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, ఉప సర్పంచ్ వెలిశాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంగలి వెంకన్న, ఏపిఎం రాజేశం గౌడ్,కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు అతికం శ్రీనివాస్ గౌడ్, మాజీ బీజేపీ మండల అధ్యక్షుడు అసరి దేవరాజు, వార్డ్ సభ్యులు నక్క పర్శరాములు, గంగుల ప్రశాంత్, పొన్నం లక్ష్మీ, జాప లక్ష్మీ,మాజీ ఆలయ ధర్మకర్త సిద్ధంశెట్టి శ్రీనివాస్ గుప్తా,నాయకులు నక్క హరీష్,జాప నాగయ్య,పోట్లపల్లి గోపాల్ రావు,పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, విఓ పొన్నం మంగ,మహిళ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అంజన్న"ఆశీర్వాద యాత్రకు "ఘనంగా" ఏర్పాట్లు..

**- కరీంనగర్ టు కొండగట్టుకు "బండి పాదయాత్ర"...**

**- కాషాయ జెండాలతో నిండిపోయిన రహదారి..**

**సూర్య రామడుగు**




అంజన్న ఆశీర్వాద యాత్ర పేరుతో కరీంనగర్ ఎంపీ కేంద్రసహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ నేడు కరీంనగర్ మహాశక్తి ఆలయం నుండి కొండగట్టు అంజన్న సన్నిధికి పాదయాత్ర చేపట్టనున్నారు. ఉదయం 6 గంటలకు మహాశక్తి ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం పాదయాత్ర మొదలు పెడతారు. గత నెలలో కరీంనగర్ నగర పాలక ఎన్నికలలో బిజెపి పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకొని కరీంనగర్ మేయర్ గా కొలగాని శ్రీనివాస్ ను బిజెపి అధిష్టానం ఖరారు చేసింది. ఈ నేపథ్యంలో కరీంనగర్ పట్టణంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా కొండగట్టు అంజన్నకు మొక్కులు చెల్లించేందుకు బండి సంజయ్ కుమార్ అంజన్న ఆశీర్వాదయాత్ర పాదయాత్ర పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. కరీంనగర్ జగిత్యాల ప్రధాన రహదారి వెంట రామడుగు మండలం వెలిచాల క్రాస్ రోడ్ వెదిర (రామడుగు)క్రాస్ రోడ్ వెదిర బస్ స్టాప్ కోనరావుపేటతోపాటు రహదారి వెంట మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో అంజన్న ఆశీర్వాదయాత్ర పేరుతో స్వాగత ఫ్లెక్సీలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు.. రామడుగు మండలం వెదిర క్రాస్ రోడ్ వద్ద మండల బిజెపి అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో బండి సంజయ్ కి ఘనంగాస్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు చేశారు.. ప్రధాని రహదారి వెంట ఎక్కడ చూసినా కాషాయమయం జెండాలతో దర్శనమిస్తున్నాయి...

## అల్ఫోర్స్ టైనీటాట్స్ ప్రైమరీ విభాగం వార్షికోత్సవం "సంచిత"

**సూర్య కరీంనగర్**

స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీటాట్స్ ప్రైమరీ విభాగంలో "సంచిత" పేరుతో పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ దామెర్ల ప్రీతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులకు ఆనందాన్ని కలిగించడంతో పాటు ఒత్తిడిని తగ్గిస్తాయని తెలిపారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాలు పెట్టుకుని కృషి చేస్తే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని పేర్కొన్నారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కెప్టెన్ డా. బి. మధుసూదన్ రెడ్డి విద్యార్థులకు క్రమశిక్షణ, లక్ష్యసాధన ఎంతో అవసరమని సూచించారు.కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై ఆరోపణలు

**- చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆర్టీఐ నేత విజ్ఞప్తి**

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండలంలోని గ్రామపంచాయతీలకు విడుదలైన 15వ ఫైనాన్స్ నిధుల వినియోగంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ ఆర్టీఐ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు, కొడిమ్యాల మండల బీజేపీ మాజీ అధ్యక్షుడు అక్కపెల్లి రవీందర్ జిల్లా పంచాయతీ అధికారికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కొందరు పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు కలిసి ఇటీవల విడుదలైన 15వ ఫైనాన్స్ నిధులను తప్పుడు బిల్లుల ద్వారా డ్రా చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి నిధులు దుర్వినియోగం కాకుండా సక్రమంగా వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రామాల్లో గృహనిర్మాణ అనుమతులు, ప్రహరీ గోడల నిర్మాణాలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను నక్షా ప్రకారం స్థల పరిశీలన చేసి పర్మిషన్ ఇవ్వాల్సి ఉండగా, కొందరు కార్యదర్శులు నిర్లక్ష్యం వహిస్తూ ఎలాంటి నిర్మాణం లేని ఖాళీ స్థలాలకు కూడా అక్రమ అనుమతులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. దీనివల్ల గ్రామాల్లో వివాదాలు తలెత్తుతున్నాయని అన్నారు. ఎంబి రికార్డులు కూడా సరిగా నమోదు చేయకుండా తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీ పాలకవర్గాలకు నిధుల వినియోగంపై పూర్తి అవగాహన కల్పించి, వాటిని సక్రమంగా అమలు జరిగేలా కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఇన్చార్జ్ విధుల్లో కాకుండా ప్రతి గ్రామపంచాయతీలో పూర్తి స్థాయి పంచాయతీ కార్యదర్శులను నియమించాలని తన వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు.

## గర్శకుర్తి లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య గంగాధర**

గంగాధర మండలం లోని గర్శ కుర్తి గ్రామం లో సమాఖ్య గ్రామైక్య సంఘము ఆధ్వర్యంలోమార్కండేయ కల్యాణ మండపంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల కోసం వివిధ ఆటల పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలలో150 మంది మహిళలు పాల్గొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ మెరుగు ప్రవీణ్ అమ్మపై ఒక హృద్యమైన పాట పాడి సభలోని అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందం ఆంజనేయులు, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రజాక్ పాషా, అసిస్టెంట్ మేనేజర్ మెరుగు ప్రవీణ్, మహిళా సంఘాల ప్రతినిధులు కొత్తూరి తార, భూత్కూరి దావీద్, కె. జీవన్ కుమార్, కముటం లావణ్య, వేల్పుల జ్యోతి, మిట్టపెల్లి సంధ్య రాణి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి అస్మిత పోటీల్లో సత్తా చాటిన అల్లీపూర్ విద్యార్థినిలు.

**సూర్య, రాయికల్**

జగిత్యాల లో జరిగిన జిల్లా స్థాయి అస్మిత పోటీల్లో భాగంగా అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీలు ప్రతిభ కనబరిచారు.అండర్ 17 విభాగంలో కబడ్డీ లో ద్వితీయ స్థానం సాధించడం తో పాటు 100మీటర్ల పరుగులో జి శ్రీనిధి గోల్డ్ మెడల్,శశి ప్రియా సిల్వర్ మెడల్,షాటపుట్ లో టి.అనూష,గోల్డ్ మెడల్,లాంగ్ జంప్ లో శశి ప్రియా గోల్డ్ మెడల్,శ్రీనిధి సిల్వర్ మెడల్ సాధించినట్లు పి డీ. క్రిష్ణ ప్రసాద్ తెలిపారు.గెలుపొందిన విద్యార్థులకు పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కిరణ్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు విద్యార్థులకు ఎంతో అవసరమని జాతీయ స్థాయిలో రాణించాలని కోరుతూ ప్రధానోపాధ్యాయులు,ఉపాద్యాయినిలు, అభినందించారు.

## కన్న కొడుకులే.... ఆగం చేస్తున్నారు...

**- పోలీసులకు ఓ కన్నతల్లి విజ్ఞప్తి...**

**సూర్య, హుజురాబాద్**



కన్న పిల్లలు కడసారి జీవితానికి ఆసరా ఉంటారని భావించి, కష్టపడి వారిని పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులకు కన్నవారే బరువతుండడంతో కన్నతల్లి శోకంతో కన్నవాళ్లే ఆగం చేస్తున్నారంటూ పోలీసులను ఆశ్రయించింది. వివరాలలోకి వెళితే... హుజురాబాద్ మండలం కనుకుల గిద్ద గ్రామానికి చెందిన మొలుగు రాజమ్మ (80)కు ముగ్గురు కుమారులు, ఒక కూతురు. తనకున్న ఎకరంన్నర వ్యవసాయ భూమితో పాటు, తనకు వచ్చిన 'దళిత బంధు' లబ్దిని సైతం ముగ్గురు కొడుకులకు రాజమ్మ పంచి ఇచ్చింది. నెలకు పది రోజుల చొప్పున తల్లిని పోషించాలని ఒప్పందం కుదుర్చుకున్నది. కానీ కొడుకులు, ఆస్తి చేతికి రాగానే మొహం చాటేశారు. అసభ్య పదజాలంతో దూషిస్తూ వేధింపులకు గురి చేశారు. దీంతో కూతురు భూలక్ష్మి వద్దకు వెళ్లి ఉంటున్న... అక్కడ కూడా ప్రశాంతంగా ఉండనివ్వడం లేదు. కొడుకుల వద్ద ఉండనివ్వకుండా, కూతురు దగ్గర ఉండనివ్వకపోవడంతో శుక్రవారం హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్ వద్దకు వచ్చి తన గోడును వెల్లబోసుకుంది. కాగా కొడుకులను పిలిచి న్యాయం చేస్తానని సిఐ హామీ ఇచ్చారు.

# డంపింగ్ యార్డ్ ఏర్పాటును అడ్డుకోవాలి

**సూర్య, హుజురాబాద్:**
హుజురాబాద్ పట్టణ శివారులోని గణేష్ నగర్ లో ఏర్పాటు చేయాలని సంకల్పించిన డంపింగ్ యార్డును అడ్డుకోవాలని కోరుతూ శుక్రవారం ప్రజా సంఘాల నాయకులు మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హన్మకొండ జిల్లా మడికొండలో ఏర్పాటు చేసే డంపింగ్ యార్డ్ ను అక్కడ ప్రజలు వ్యతిరేకిస్తే అక్కడి నుండి హుజురాబాద్ లో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది అన్నారు. ఒకవైపు కరీంనగర్ లో ఉన్న డంపింగ్ యార్డ్ ను తొలగించాలని అక్కడి నాయకులు, ఎంపి, మంత్రులు



ఆదేశిస్తున్నారని, కానీ హుజురాబాద్ లో నూతనంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ప్రభుత్వం ముందుకు వస్తుందన్నారు. డంపింగ్ యార్డ్ గణేష్ నగర్, పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం వాతావరణం పూర్తిగా దెబ్బతింటుందని, నీరు, గాలి కలుషితమైపోతుందని అన్నారు. వీటిని పీల్చుకోవడం వల్ల ప్రజలకు శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్ లాంటివి వస్తాయని అన్నారు. ఇప్పటికైనా ప్రజల ఆరోగ్యం బాగుపడడం కోసం ఈ ప్రాంత వాతావరణం కలుషితం కాకుండా ఉండేందుకు డంపింగ్ యార్డ్ ఏర్పాటును రద్దు చేయడం కోసం మున్సిపాలిటీ తీర్మానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పల్కల ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, గూడూరు స్వామి రెడ్డి, మచ్చ సమ్మిరెడ్డి, తునికి సమ్మయ్య, మట్టెడ ప్రకాష్, సహదేవ్, భద్రయ్య, బిక్షపతి, సతీష్, స్వామి, వేల్పుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు.

**- 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు. - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.**

**సూర్య జిగిత్యాల**



మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు జిల్లా పరిధిలోని 68 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే పదోవ తరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంట వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో వుంటుందని, పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రల చుట్టుపక్కల ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, నిర్వహించ రాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు మూసివేయాలని సూచించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణం లో పరీక్షలు రాసే విధంగా ఎటువంటి ఆటంకాలు తలెత్తకుండా భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రంలో కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకను శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కోనరావుపేట మండల కేంద్రంలో మండల శాలివాహన సంఘం ఆధ్వర్యంలో మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మొల్లమాంబ దేశం గర్వించదగ్గ మహిళ అని, భావితరాలకు స్ఫూర్తిప్రదాత అని పేర్కొన్నారు. తెలుగు భాషలో మొట్ట మొదట కవయిత్రిగా రామాయణ కావ్యాన్ని రాసి ఆమె అందరినీ విశేషంగా ఆకట్టుకున్నారని కొనియాడారు. మాట్లాడుతూ మొల్ల జీవిత విశేషాలను తెలిపారు. కార్యక్రమంలో శాలివాహన సంఘం నాయకులు వంగపల్లి శ్రీనివాస్ మండల యూత్ అధ్యక్షులు వంగపల్లి రాము, ఉపసర్పంచ్ శేఖర్, దేవరాజు పోతుకంటి లింగం, భూమలింగం ,ఇద్దగిరి రవి, దుర్గయ్య, నారాయణ ,కనకయ్య మనోహర్ పాల్గొన్నారు.

## మహిళలకు పెరటి కోళ్ల పంపిణీ

**సూర్య కోనరావుపేట**

మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని డీఆర్డీఏ పీడీ ఎం. గీత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో స్వశక్తి మహిళలకు పెరటి కోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు పెరటి కోళ్ల పెంపకం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వం మహిళల జీవనోపాధి మెరుగుపర్చేందుకు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, అందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కాశీరాం, ఏపీఎం రాజేష్, ఐకేపీ సీసీలు, విఓలు, స్వశక్తి మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## మహిళా దినోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.

**సూర్య జిగిత్యాల**



జగిత్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. దీనికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య ముఖ్య అతిథిగా పాల్గొనీ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళ ఉద్యోగులు, అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బి ఎస్ లత, రాజ గౌడ్, జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి రాజ్ కుమార్, మున్సిపల్ ఛైర్మెన్ లు సమీండ్ల వాణి శ్రీనివాస్, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి, డి ఎం అండ్ హెచ్ ఓ సుజాత, బి సి వెల్ఫేర్ అధికారి సునీత, టి ఎల్ ఎఫ్ అధ్యక్షురాలు నాగ లక్ష్మి, ఎ ఓ శ్రీనివాస్, మహిళ అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్

**సూర్య గంగాధర**



గంగాధర మండలంలోని కురిక్యాల గ్రామంలోని ఉపాధి కూలీ పనులను మండల అభివృద్ధి అధికారి శుక్రవారం పరిశీలించారు. గ్రామ పాత చెరువులో 65 మంది కూలీలు పనిచేయగా వారి హాజరు శాతం ఆన్లైన్ లో వేయడాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలు ఉదయం వేళ మాత్రమే పనిచేయాలని సూచించారు. ఈకేవైసీ, ఎఫ్ ఆర్ సి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి దమ్మని రాము, ఎస్ బి ఏం కోఆర్డినేటర్ వేణు గ్రామ సర్పంచ్ గ్రామ కార్యదర్శి పాల్గొన్నారు.

## తితిది దేవస్థానంలోని జపాలి లో హనుమాను దీక్ష మాల స్వీకరణ

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలం లోని మైతాపూర్ గ్రామానికి చెందిన అనుమల్ల సత్యనారాయణ తిరుమల తిరుపతి దేవస్థానంలో ని హనుమంతుడు పుట్టిన ప్రదేశం లోని జాపళి తీర్థము లోని జపాలి లోని హనుమాన్ మందిరంలో ఇరువై ఒక్క రోజులపాటు హనుమాన్ మాల దీక్ష స్వీకరించారు. తిరుపతి తిరుమల శ్రీవారి ఆలయంలో జపాలి హనుమంతుడు పుట్టిన ప్రదేశంలో హనుమాన్ మాల వేసుకోవడం చాలా మంచి అవకాశం వచ్చిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు చాలా అదృష్టం గా భవిస్తున్న అని దీక్ష స్వామి తెలిపారు.

## విద్యార్థులకు కరాటే బెల్టులు అందజేత

**సూర్య గంగాధర**



గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో సరస్వతి హై స్కూల్ విద్యార్థులకు ఒకినోవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలోశు క్రవారం కరాటే బెల్టులు అందించినట్లు పాఠశాల కరస్పాండెంట్ మిట్టపెల్లి రాజశేఖర్ తెలిపారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన కరాటే పోటీ పరీక్షలలో పాఠశాలకు చెందిన సుమారు 70 మంది విద్యార్థినీ, విద్యార్థులు కరాటే పోటీలలో పాల్గొని వారి, వారి స్థాయికి తగ్గ ప్రతిభను ప్రదర్శించి కరాటేలోని వివిధ స్థాయి బెల్టులనుఅందించనట్లు పేర్కొన్నారు. సర్టిఫికెట్లను పాఠశాల కరాటే శిక్షకుడు పుల్లూరి శ్రీనివాస్ శిక్షణలో, ఒకినోవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ చీఫ్ ఎగ్జామినర్ కే. వసంత కుమార్ పర్యవేక్షణలో సాధించారు. ఇట్టి బెల్టులను గ్రామ సర్పంచ్ చిందం ఆంజనేయులు గారు అందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మిట్టపల్లి మాధవి తో పాటు ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులుపాల్గొని విద్యారులను అభినందించారు.

## భక్తి శ్రద్ధలతో పెద్దమ్మ తల్లి బోనాల జాతర

**సూర్య కోనరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని కొండాపూర్ గ్రామంలో గ్రామ దేవత పెద్దమ్మ తల్లి బోనాల జాతర శుక్రవారం భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్సవంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. డప్పు చప్పుల తో మహిళలు బోనాలు మోసుకుంటూ ఊరేగింపుగా తీసుకెళ్లగా గ్రామమంతా ఉత్సాహభరితమైన పండుగ వాతావరణంతో కళకళలాడింది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని గ్రామ ప్రజలకు ఆయురారోగ్యాలు కలగాలని, రైతులు పాడి పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. గ్రామ దేవత జాతర సందర్భంగా యువత, మహిళలు, పెద్దలు భక్తి భావంతో పాల్గొనడం విశేషంగా కనిపించింది. ఈ సందర్భంగా సర్పంచ్ వంకాయల గౌతమి ప్రశాంత్ మాట్లాడుతూ.. పెద్దమ్మ తల్లి కరుణాకటాక్షాలతో గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజిరెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు వంకాయల శేఖర్, ఉపాధ్యక్షుడు జిట్టవేణి ప్రశాంత్, దండు రవి, సతీష్, భూమయ్య, నరేష్, నాంపల్లి రవి,ముదిరాజు సంఘ నాయకులు,సభ్యులు ,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజక్కపలి లో శ్రమదాన కార్యక్రమం

**సూర్య వెల్గటూర్**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని రాజక్కపలి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ దొరిశెట్టి మల్లేశం ఆధ్వర్యంలో శుక్రవారం శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పలుచోట్ల పిచ్చి మొక్కలు,చెత్తను తొలగించి, రోడ్లు శుభ్రపరచారు. ఈ సందర్భంగా కార్మికులకు లేబర్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాజేశం,ఉప సర్పంచ్ పోచయ్య, పంచాయతీ సెక్రటరీ స్రవంతి వార్డు సభ్యులు,ప్రజలు పాల్గోన్నారు.

## పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు శుభాకాంక్షలు

**- కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి**

**సూర్య కరీంనగర్**



ఈ రోజు నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే ముఖ్యమైన దశ అని పేర్కొంటూ, భయం లేకుండా పూర్తి ఆత్మవిశ్వాసంతో, ఏకాగ్రతతో పరీక్షలు రాయాలని సూచించారు.సమయపాలన పాటిస్తూ పరీక్షా కేంద్రానికి ముందుగానే చేరుకోవాలని, ప్రశ్నపత్రాన్ని జాగ్రత్తగా చదివి సమాధానాలు రాయాలని సూచించారు. కష్టపడి చదివిన ప్రతి విద్యార్థి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, గురువులకు గౌరవం తీసుకురావాలని కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తరపున ఆకాంక్షించారు.

## పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా డెమొక్రటిక్ మండల అధ్యక్షులు గా సంటి శ్రీనివాస్..

**సూర్య రామడుగు**




నేషనల్ జోనల్ సెక్రటరీ ఆఫ్ తెలంగాణ హరీష్ సహాయ తెలంగాణ అధ్యక్షులు డాక్టర్ శేషగిరిరావు ప్రధాన కార్యదర్శి సంజీవ్ రావు తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ పోతునూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీని ఎనుకున్నాను. ఈకమిటీలో జిల్లా కన్వీనర్ గా రామడుగు మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన సంటి శ్రీనివాస్ కో కన్వీనర్ గా బందారావు రాజబాబుగౌడ్ని ఎన్నుకున్నారు. ఈపార్టీ 2018 లో స్థాపించడం జరిగింది.నాగపూర్ లో ప్రస్తుతం ఈ పార్టీ 22 రాష్ట్రాల్లో ఎమ్మెల్యే ఎంపీలుగా అన్ని ప్రాంతాల్లో పోటీ చేయడం పి. పి. ఐ.(డి) పార్టీ గుర్తు పండ్ల బుట్ట హుస్నాబాద్ చొప్పదండిహుజురాబాద్ ,పరకాల పెద్దపల్లి ఎంపీసీట్లలో పోటీ చేశారు. ముఖ్య ఉద్దేశం రాజ్యాంగ బద్ధంగా బడుగు ,బలహీనవర్గాల, రాజకీయ చైతన్యం కోసం సామాజికంగాఅసమానతలను దూరం చేసి ప్రజలను ఐక్యం చేయడానికి ఏర్పాటు చేశారు.పి.పి. ఐ.(ఐ) స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్. శేషగిరిరావు. సెల్ నెంబర్.9490834455. ఆర్గనైజింగ్ సెక్రటరీ పోతునూరి సత్యనారాయణ సెల్ నెంబర్.8179932039

# వాహనాలు కుదువ పెట్టుకుని అధిక వడ్డీ దందా

## - 'ఖని' మార్కండేయ కాలనీలో బహిరంగంగా అక్రమ వడ్డీ వ్యాపారం

**సూర్య-గోదావరిఖని**

పట్టణంలో వాహనాలను కుదువ పెట్టుకుని అధిక వడ్డీకి డబ్బులు ఇచ్చే అక్రమ దందా బహిరంగంగానే కొనసాగుతున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. మోటార్ సైకిల్ నుంచి విలాసవంతమైన కార్ల వరకు వాహనాలను కుదువగా తీసుకుని భారీ వడ్డీలతో డబ్బులు ఇచ్చే కార్యాలయం పట్టణ నడిబొడ్డున ఉన్న మార్కండేయ కాలనీలోని చాట్ భండార్ సమీపంలోనే నిర్వహిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ దందాలో భాగంగా డబ్బులు తీసుకునే వ్యక్తుల నుంచి ముందుగా వాహనానికి సంబంధించిన ఆర్‌సీ బుక్, ఇతర పత్రాలు, అలాగే ఒక బ్లాంక్ చెక్ తీసుకోవడమే కాకుండా వాహనాన్ని కూడా తమ స్వాధీనం చేసుకుంటున్నట్లు సమాచారం. అప్పు ఇచ్చే సమయంలో వాహనం అప్పుదారుల ఆధీనంలోనే ఉండగా, అప్పు తీసుకున్న వ్యక్తి ప్రతి వారం తప్పనిసరిగా వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది.



ఒకవేళ వడ్డీ చెల్లింపులో ఆలస్యం జరిగితే ఆ వాహనాన్ని ఇతరులకు అమ్మే ప్రక్రియను కూడా ప్రారంభిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇటీవల ఒక వ్యక్తి వీరి వద్ద రూ.4 లక్షలు అప్పుగా తీసుకోగా వారానికి రూ.20 వేల చొప్పున వడ్డీ వసూలు చేస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. లెక్కల ప్రకారం ఇది వారానికి సుమారు 5 శాతం వడ్డీ, నెలకు రూ.80 వేల కు 20 శాతం నెలవారీ వడ్డీగా మారుతోంది. దీంతో అప్పు తీసుకున్న వ్యక్తులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అవసరాల్లో ఉన్న ప్రజలను లక్ష్యంగా చేసుకుని కొందరు ప్రైవేట్ అప్పుదారులు ఇలాంటి అధిక వడ్డీ దందా కొనసాగిస్తున్నప్పటికీ, వాటిని అరికట్టాల్సిన సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. వాహనాలు, పత్రాలు, బ్లాంక్ చెక్కులు తీసుకుని ప్రజలను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ అక్రమ దందాపై పోలీసులు, సంబంధిత అధికారులు వెంటనే దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. ఇక ఈ దందా నిర్వహిస్తున్న వ్యక్తి గతంలో ఇక్కడ జరిగిన ఉద్యోగాల కుంభకోణంలో కూడా ప్రధాన సూత్రధారిగా ఉన్నాడని స్థానికులు ఆరోపించడం గమనార్హం. అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# యాజమాన్యం ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్ లను తొలగించే కుట్రలు మానుకోవాలి

## - ఐఎఫ్టీయూ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న

**సూర్య, సెంటినరీ కాలనీ**

భూపాలపల్లి డివిజన్‌లో పనిచేసేటటువంటి ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్‌లను తొలగించే ప్రయత్నాలను సింగరేణి యాజమాన్యం వెంటనే విరమించుకోవాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న డిమాండ్ చేశారు. శుక్రవారం భూపాలపల్లి ఎస్ అండ్ పిసి కార్యాలయం వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్‌లను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టుల (ఓసిపి) ఏర్పాటుకు గ్రామాలను స్వాధీనం చేసుకుంటూ, ప్రభావిత గ్రామాల యువతకు, రిటైర్డ్ కార్మికుల పిల్లలకు ఉపాధి కల్పిస్తామని చెప్పి ప్రైవేటు సెక్యూరిటీ ఉద్యోగాలు ఇచ్చారని తెలిపారు. అయితే ప్రస్తుతం అదే కార్మికులను ఉద్యోగాల నుంచి తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. గత 18 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు పరుగు పందెం వంటి పరీక్షలు పెట్టి



ఎంపిక చేసే విధానాన్ని తీసుకురావడం అన్యాయమని ఆయన అన్నారు. కొత్తగా ఉద్యోగాలు ఇస్తున్నట్లుగా పత్రిక ప్రకటనలు చేయించడం ద్వారా నిరుద్యోగ యువత, పాత కార్మికుల మధ్య యాజమాన్యం విభేదాలు సృష్టించే పరిస్థితి తీసుకువస్తున్నారని విమర్శించారు. యాజమాన్యం వెంటనే ఈ విధానాన్ని మార్చుకొని, ఇప్పటికే పనిచేస్తున్న కార్మికులు ఉద్యోగాల్లో కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే భూపాలపల్లి డివిజన్‌లో ప్రభావిత గ్రామాల కుటుంబాలతో కలిసి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల వద్ద ముట్టడి, జీఎం కార్యాలయం ముట్టడి వంటి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అలాగే ఈ ఉద్యమానికి ప్రాంతంలోని కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలను ఐక్యం చేసి మద్దతు తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లు మేకల సతీష్, జె. శంకర్, ఎం. రాజు, బి. రాజేందర్, ఎం. రాము, కుమారస్వామి, జోర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ బాధితులు వైద్య సేవలు వినియోగించుకోవాలి

## - జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్

**సూర్య జిగిత్యాల ప్రతినిధి**




క్షయ బాధితులకు సత్వర వైద్య సేవలు అందించాలని జగిత్యాల జిల్లా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ సునీల్ కుమార్, జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరిండెంట్ కృష్ణమూర్తి తో కలిసి క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జగిత్యాల మాతా శిశు సంరక్షణ ఆస్పత్రిలో టీబీ కోర్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు విభాగాల వైద్య నిపుణులకు క్షయ బాధితులకు చేపడుతున్న సేవలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పల్మనాలజిస్ట్ డాక్టర్ సుమలత డ్రగ్ రెసిస్టెన్స్ టీబీ గురించి వైద్యాధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా క్షయ నివారణ అధికారి డా.శ్రీనివాస్ మాట్లాడుతూ బాధితుల కు అందించాల్సిన ప్రత్యేక పరీక్షలు, వైద్యం, చేపట్టాల్సిన చర్యలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల గవర్నమెంట్ మెడికల్ కళాశాల విభాగాధిపతులు, వైద్యాధికారులు, డిపి పి ఎం హరీష్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్లు శ్రీనివాస్ మహేష్ ఆంజనేయులు హెల్త్ ఎడ్యుకేటర్ తరాల శంకర్, సూపర్వైజర్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్స్, పెన్నులు అందజేత

**సూర్య, గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ కాసారపు భవాని-అరవింద్ గౌడ్ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్స్, పెన్నులు మరియు పౌచులు అందించచ దం జరిగింది. ఈ సందర్బంగా సర్పంచ్ కాసారపు భవాని-అరవింద్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలలో మంచి మార్కులు తెచ్చుకొని 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని మంచి విద్యను అందించినటువంటి ఉపాధ్యాయులకు, తమ పైన నమ్మకం పెట్టుకున్నటువంటి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. ఎగ్జామ్స్ ప్యాడ్స్, పెన్నులు, పౌచులు, అందించినందుకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిరవేణి రవి, గ్రామపంచాయతీ కార్యదర్శి బొమ్మెళ్ళ నరేష్, డాక్టర్ పి శ్రీనివాస్, మడ్డి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఏఎన్ఎం బుజ్జమ్మ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ధూళికట్టలో పీఎం కిసాన్ 22వ విడత విడుదల కార్యక్రమం వీక్షణ

**సూర్య - ఎలిగేడు**



ఎలిగేడు మండలంలోని ధూళికట్ట రైతు వేదికలో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకానికి సంబంధించిన 22వ విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని దృశ్యశ్రవణ మాధ్యమం ద్వారా రైతులు వీక్షించారు. ఈ సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విడుదల చేసిన కార్యక్రమాన్ని రైతులు ఆసక్తిగా వీక్షించారు. అనంతరం రైతులకు పీఎం కిసాన్ పథకం ప్రయోజనాలు, అర్హతలు నమోదు విధానం గురించి అధికారులు అవగాహన కల్పించారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధూళికట్ట సర్పంచ్ మారం కొమురయ్య, కప్పల ప్రవీణ్, పల్లెర్ల వెంకటేష్ గౌడ్, మండ అధికారి ఉమాపతి, ఏఈఓలు శరణ్య, సురేష్, గణేష్, రైతులు పాల్గొన్నారు.

# పలు వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు పలు వేడుకలలో పాల్గోన్నారు. సెంటినరి కాలని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం మేడగాని వెంకటేష్-రవళిక కుమారుడు రుద్రాన్ష్ జన్మదిన వేడుకలలో, రాంనగర్ లో ఉడుత(డిష్) రవి-విజయ కూతురు శిరీ నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో, రత్నాపూర్ గ్రామంలో ఏదుల సదయ్య-స్వరూప కుమారుడు శ్రీకాంత్-తేజస్విని రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. రత్నపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావుతో, వార్డు సభ్యులు పున్నం మనితేజ, తన్నీరు ప్రదీప్,నాయకులు కట్ట సంతోష్, వేముల రాజు, సోమారపు కనకయ్య, పల్లె.ప్రశాంత్,నూనె రామచందర్, నూనె.రాజేశం,చిట్టి మల్లయ్య పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో విద్యార్థులు పరీక్షలు రాయాలి

## - హైకోర్టు అడ్వకేట్ బుర్ర వీరస్వామి గౌడ్

**సూర్య - ఎలిగేడు**



ఎలిగేడు మండల కేంద్రంలో శుక్రవారం పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు హైకోర్టు అడ్వకేట్, ఎలిగేడు మాజీ ఎంపీపీ బుర్ర వీరస్వామి గౌడ్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుండి ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షలను విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా, భయాందోళనలకు లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో రాయాలని సూచించారు. పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితంలో ఒక ముఖ్యమైన దశ అని పేర్కొన్నారు. చదివిన పాఠాలను పునరావృతం చేసుకుంటూ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకొని తమ తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ అంటూ తెలిపారు.

# లాలపల్లి గ్రామంలో గాలికుంటు టీకాల కార్యక్రమం

**సూర్య - ఎలిగేడు**

ఎలిగేడు మండలంలోని లాలపల్లి గ్రామంలో శుక్రవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పశువులకు టీకాలు వేయగా, మొత్తం సుమారు 105 పశువులకు టీకాలు అందించారు. పశువుల్లో వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ టీకాలు వేయడం చాలా అవసరమని అధికారులు రైతులకు సూచించారు. పశుసంవర్ధక శాఖ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏలేటి వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్, పశువైద్యురాలు ఝాన్సీ, గోపాలమిత్రం సమ్మయ్య, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా

# దివ్యాంగుల అభ్యున్నతికి కృషి చేస్తున్నాయి

### - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య,రాయికల్**

దివ్యాంగుల అభ్యున్నతికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కృషి చేస్తున్నాయని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన భవిత సెంటర్‌ను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులకు మంచి విద్య బోధన కోసం భవిత కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తం గా దివ్యాంగుల అభ్యున్నతికి కృషి చేస్తున్నాయన్నారు. దివ్యాంగులు విద్యతో ఏదైనా సాధించవచ్చని,విద్యతో ఆత్మస్థైర్యం పెంపొందుతుందన్నారు. దివ్యాంగులకు అన్ని విధాలుగా ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని, జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సైతం దివ్యాంగులకు అవసరమైన అన్ని పరికరాలు అందించే విధంగా కృషి చేస్తానన్నారు అని అయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగుతున్నాయని,గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల



కుటుంబాలకు 5 లక్షల చొప్పున అందజేయడం గొప్ప కార్యక్రమం అన్నారు. గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని,ఆరోగ్యశ్రీ లో వైద్య సేవలు 10 లక్షల వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెంచడం జరిగిందన్నారు. రాయికల్ పట్టణంలో తాగునీటి కల్పనకు నిధులు మంజూరు చేయడం జరిగిందని,స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేయాలని,వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బంది లేకుండా చొరవ తీసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని,అర్హులను గుర్తించాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులదేనని అన్నారు. అనంతరం రాయికల్ పట్టణ గుడేటి రెడ్డి సంఘంలో 36 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 14 లక్షల 36 వేల రూపాయల విలువగల చెక్కులను,15 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 15 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసారు. అలాగే గల్ఫ్ లో మరణించిన రాయికల్‌కి చెందిన తోట ధర్మయ్య, అల్లిపూర్ గ్రామానికి చెందిన దాసరి రమేష్ కుటుంబ సభ్యులకు 5 లక్షల చొప్పున ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ కట్కం రవీందర్, కమిషనర్ నాగరాజు,ఎంపీడీవో చిరంజీవి,ఎంపీవో సుష్మా,వైస్ చైర్మన్ సౌజన్య శ్రీదర్ రెడ్డి,మాజీ ఛైర్మెన్ మోర హనుమండ్లు, సీనియర్ నాయకులు రాజి రెడ్డి, ఏనుగు మల్లారెడ్డి,కోల శ్రీనివాస్,రవీందర్ రావు, పడిగేల రవీందర్ రెడ్డి,సురేందర్ నాయక్,మోహన్, శేఖర్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,మర్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్,యంఏ ముఖీద్,తిరుపతి గౌడ్,సర్పంచులు,కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### - వివిధ రంగాల మహిళలకు అవార్డుల ప్రధానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో మహిళా విజేతలను గౌరవిస్తూ పురస్కారాల ప్రధాన ఉత్సవం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకలకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, అదనపు కలెక్టర్లు బిఎస్ లత, రాజా గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాలలో విశేష కృషి చేసిన మహిళలకు ఉత్తమ సేవలు అందించిన మహిళా ఉద్యోగులకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తితో ఎదిగి సమాజానికి స్ఫూర్తిగా నిలవాలన్నారు. మహిళల శక్తి సామర్థ్యాలు అనంతమని వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారు అన్నారు. ఈ ఏడాది మహిళా దినోత్సవ తీమ్ ఇవ్వడం ద్వారా



పొందడం కు అనుగుణంగా మహిళలకు మనం ఎంత సాయం అందిస్తే సమాజం అంతా అభివృద్ధి చెందుతుంది అని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా పార్లమెంటు వరకు వెళ్తున్నారు అన్నారు. మహిళల్లో ఉన్న అంతర్గత శక్తిని చూసి కొందరు భయపడుతున్నారు అన్నారు. మహిళలు ధైర్యంగా ఉండి తోటి మహిళలకు అండగా నిలవాలని సూచించారు. అదనపు కలెక్టర్ బి ఎస్ లత మాట్లాడుతూ ఆలోచనల్లో ఆధునికత ఉండాలి కానీ అది కేవలం చదువువల్లే రాదని మనసు మార్చుకోవడం వల్ల వస్తుందని అభిప్రాయపడ్డారు. పురస్కార గ్రహీతలు ఆర్థిక రంగం నుండి నాంపల్లి స్రవంతి నగల తయారి కేంద్రం ద్వారా పది మంది మహిళలకు ఉపాధి కల్పిస్తున్నందుకు, అఫ్రోజ్ జ్యూట్ బ్యాగుల తయారీ కేంద్రం స్థాపించి పలువురు మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తున్నందుకు, సాంస్కృతిక రంగం అనిత ప్రముఖ రచయిత్రిగా తెలుగు సాహిత్యానికి చేస్తున్న కృషికి గుర్తింపుగా సామాజిక సేవా రంగం సంచార జాతర అభివృద్ధి వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు చేసిన కృషికి గాను అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి, ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి కే రాజ్ కుమార్, బీసీ వెల్ఫేర్ అధికారి సునీత, ఏవో శ్రీనివాస్ మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**సూర్య సారంగాపూర్**

నేటి నుండి జరిగే పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు కృషి చేయాలని జగిత్యాల జిల్లా ఎస్సీ ఎస్టి అట్రాసిటీ



విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు ఎండబెట్ల ప్రసాద్ పేర్కొన్నారు. శుక్ర వారం సారంగాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పదవ తరగతి మొదటి మెట్టు అని,ఇక్కడ నుండే విద్యార్థుల భవిష్యత్తుకు నాంది అని అన్నారు. జగిత్యాల జిల్లాలోనే సారంగాపూర్ మండలానికి మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కిషోర్ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈలాంటి కార్యక్రమాలు చేపట్టడం అబిందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బైరి మల్లేష్ యాదవ్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాంబారు గంగాధర్,తిరుపతి,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ ఆశీర్వాద యాత్ర పేరుతో పాదయాత్ర

**సూర్య మల్యాల**



కరీంనగర్ ఎంపీ కేంద్ర సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ నేడు శనివారం కరీంనగర్ నుండి కొండగట్టు అంజన్న ఆలయం కు అంజన్న ఆశీర్వాద యాత్ర పేరుతో పాదయాత్ర నిర్వహించనున్నారు. ఇటీవల కరీంనగర్ నగర పాలక ఎన్నికలలో అత్యధిక స్థానాలు బిజెపి కార్పొరేటర్లు గెలిచి మేయర్ గా కోలగాని శ్రీనివాస్ ను బిజెపి అధిష్టానం కూర్చోబెట్టింది. ఈ నేపథ్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో నగర పాలక అత్యధిక స్థానాలు కార్పొరేటర్లుగా గెలిచి మేయర్ సీట్ దక్కించుకోవడంతో బండి సక్సెస్ అయ్యారు. దీంతో కొండగట్టుఅంజన్నకు మొక్కులు చెల్లించేందుకు శనివారం ముహూర్తం ఫిక్స్ అయింది. శనివారం ఉదయం 6 గంటలకు జిల్లా కేంద్రంలోని చైతన్యపురి లోని శ్రీ మహాశక్తి దేవాలయంలో బండి సంజయ్ కుమార్ పూజలు చేసిన అనంతరం కొండగట్టుకు అంజన్న ఆశీర్వాదం యాత్ర పేరుతో కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేపట్టనున్నారు. అనంతరం కొండగట్టుకు చేరుకొని అంజన్నకు మొక్కులు చెల్లించుకుంటారు. ఇప్పటికే జిల్లాబీజేపీ పార్టీ మండల శ్రేణులు కరీంనగర్ నుండి రామడుగు గంగాధర కొడిమ్యాల మల్యాల కరీంనగర్ జగిత్యాల ప్రధాన రహదారి వెంట అంజన్న ఆశీర్వాదయాత్ర పేరుతో కార్యకర్తలు ఫ్లెక్సీలను అడుగడుగునా ఏర్పాట్లు పూర్తి చేశారు. పాదయాత్రలో బండి సంజయ్ వెంట నగరపాలక సంస్థలో గెలుపొందిన బిజెపి కార్పొరేటర్లు జిల్లా మండల పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## పారిశుధ్య పనులను పకడ్బందీగా అమలు చేయాలి

**సూర్య, రాయికల్**



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య పనులను పకడ్బందీగా అమలు చేయాలని నోడల్ అధికారి శ్రీధర్ రావు అన్నారు. రాయికల్ మున్సిపాలిటి పరిధిలో చేపట్టిన పారిశుధ్య పనులను నోడల్ అధికారి శ్రీధర్ రావు పరిశీలించారు. ఈ సందర్బంగా అధికారులకు తగు సూచనలు చేసి 99 రోజుల కార్యాచరణ పటిష్టంగా చేయాలని తెలిపారు. అన్ని వార్డులలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం, 4 వ వార్డులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. అన్ని డ్రైనేజి లలో బ్లీచింగ్,తడి చెత్త పొడి చెత్తపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు, నాయకులు తురగా శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్‌ల సేవలు అభినందనీయం

**సూర్య, రాయికల్**



ప్రపంచ టెక్నీషియన్ దినోత్సవం సందర్భంగా రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ విధులు నిర్వహిస్తున్న సంతోష్ గౌడ్ ను సామాజిక సేవకులు బత్తిని నాగరాజు చేతుల మీదుగా ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్‌ల సేవలు అభినందనీయం అని,రోగా నిర్ధారణ లో ల్యాబ్ టెక్నీషియన్ పాత్ర కీలకంగా మారాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోద్దుల శివ కుమార్,సంజీవ్,రాచకొండ వెంకటేష్, బాపురపు రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎగ్జామినేషన్ మెటీరియల్ పంపిణి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ జగిత్యాల జిల్లా చాప్టర్ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థి, విద్యార్థులకు జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి శుక్రవారం ఎగ్జామినేషన్ మెటీరియల్ పంపిణీ చేశారు. వారి వెంట అడ్వైజరీ చైర్మన్, డా. వేణుగోపాల్ రెడ్డి, ప్రెసిడెంట్ ఆడువాల లక్ష్మణ్,వైస్ ప్రెసిడెంట్ ఊటూరి నవీన్ కుమార్, డైరెక్టర్స్ డాక్టర్ మృదుల రెడ్డి, రేపెల్లి హరికృష్ణ, బొడ్ల జగదీష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కవయిత్రి అయిత అనితకు ఉమేన్స్ డే అవార్డు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ కవయిత్రి, ఉపాధ్యాయురాలు అయిత అనిత ఉమేన్స్ డే అవార్డు అందుకున్నారు. జగిత్యాల జిల్లా కలెక్టరెట్ సముదాయంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల ముగింపు సమావేశం జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులు, మహిళా ఉద్యోగులు, అధికారిణిలు పాల్గొనగా ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌లు హాజరయ్యారు. సాహిత్య రంగంలో, ఉపాధ్యాయ వృత్తిలో విశేష కృషికి గాను ఈమెకు ఉమేన్స్ డే అవార్డును అదనపు కలెక్టర్ లత, జగిత్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ లు సన్మానించి ప్రశంషా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు, లక్కరాజు శ్రీ లక్ష్మి, ములస్తం లావణ్య, మద్దెల సరోజన, ఓదెల గంగాధర్, మాడిశెట్టి శ్రీనివాస్, డా. శ్యామ్ సుందర్, రుద్రాంగి కమల, రాధ, రమాదేవి తదితరులు హర్షం వెలిబుచ్చారు.

## గల్ఫ్ కార్మికుల, కుటుంబాల సంక్షేమానికి

# తెలంగాణ రాష్ట్ర సర్కార్ చేయూత

### - కల్యాణ లక్ష్మితో పేదింటి ఆడబిడ్డలకు ముఖ్యమంత్రి అండ
### - ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ప్రత్యేక దృష్టి సారించిందని ఉపాధి నిమిత్తం గల్ఫ్‌కి వెళ్లి ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదు లక్షల పరిహారం అందించడం చాలా గొప్ప కార్యక్రమనీ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్వార్టర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగిత్యాల పట్టణానికి చెందిన 4గురు గల్ఫ్‌లో మరణించగా వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల ప్రొసీడింగ్ కాపీలను భాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అందజేశారు. దీంతోపాటు జగిత్యాల పట్టణ, రూరల్, అర్బన్ మండలానికి చెందిన 10 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 10 లక్షల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు .ఎమ్మెల్యే మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల



సంక్షేమంపై రేవంత్ రెడ్డి సర్కార్ ప్రత్యేక దృష్టి సారించిందనీ,ఉపాధి నిమిత్తం గల్ఫ్ కి వెళ్లి ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదు లక్షల పరిహారం చాలా గొప్ప కార్యక్రమం అన్నారు.ఏడు గల్ఫ్ దేశాలలో మరణించిన గల్ఫ్ కార్మికులు ఆరు నెలల వ్యవధిలో దరఖాస్తు చేసుకోవడంతో ఐదు లక్షలు పరిహారం అందుతుందనీ తెలిపారు. గత దశాబ్ద కాలం నుండి గల్ఫ్ సంఘాలు ఎన్ఆర్ఐ పాలసి కోసం అనేక మార్లు వినతి సమర్పించాయన్నారు. ముఖ్యమంత్రి గల్ఫ్ కార్మికుల భాధలను అర్థం చేసుకొని 5 లక్షలు అందజేయటం వల్ల వారి కుటుంబాలు ఆర్థికంగా భరోసా ఇచ్చారనీ అన్నారు. కల్యాణ లక్ష్మి పథకాన్ని అమలు చేస్తూ పేదింటి ఆడబిడ్డకు ముఖ్యమంత్రి అండగా నిలిచారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, ఎమ్మార్వో రామ్మోహన్, సీనియర్ నాయకులు బాలే శంకర్, మహేశ్వర్ రావు, బాల ముకుందం, గడ్డం నారాయణ రెడ్డి,సర్పంచుల ఫోరమ్ కట్ట అధ్యక్షుడు రాజేందర్, సర్పంచ్ లు గోడిసెల గంగాధర్,మహేష్,ప్రకాష్,జమున రాజేందర్, ములసపు మహేష్,సంగేపు మహేష్, ఆనంద్ రెడ్డి, కౌన్సిలర్ లు పవిత్ర మహేష్, హరీష్, నాయకులు ఆరుముల్ల పవన్, రాజశేఖర్ రెడ్డి, మహేందర్, రాజేశ్వర్ రెడ్డి,శరత్ రావు, మల్లారెడ్డి,సురేందర్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మొల్లమాంబ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

### - శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడిపెల్లి కృష్ణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

వాల్మీకి రాసిన రామాయణాన్ని సంస్కృతం నుంచి తెలుగులోకి ఐదు రోజుల్లో అందరికి అర్థం అయ్యే విధంగా రచించిన మహిళా కవయిత్రి కుమ్మర మొల్లమాంబ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని శాలివాహన సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మామిడిపల్లి కృష్ణ డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని 13వ వార్డులో ఉన్న శాలివాహన సంఘ భవనంలో శుక్రవారం మొల్లమాంబ 585వ జయంతి వేడుకలను లింగంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు సిరికొండ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మామిడిపెల్లి కృష్ణతో పాటు వార్డు కౌన్సిలర్ సిరికొండ వరలక్ష్మి శ్రీనివాన్ తదితరులు మొల్లమాంబ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. 16వ శతాబ్దంలో శ్రీ కృష్ణ దేవరాయల కాలంలో



తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ గుర్తింపు పొందిందన్నారు. మహిళలతో పాటు కుమ్మరి కులస్థులు మొల్లమాంబను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగుతూ ఆమె ఆశయాలను నెరవేర్చాలన్నారు. ప్రభుత్వం జిల్లా కేంద్రంలో మొల్లమాంబ విగ్రహాన్ని ఏర్పాటు చేసేలా జగిత్యాల ప్రాంత నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షుడు శంకరయ్య, జిల్లా వృత్తి విభాగం అధ్యక్షుడు మామిడిపెల్లి మహిపాల్, జిల్లా యూత్ విభాగం అధ్యక్షుడు చింతకింది నరేష్, జిల్లా కోశాధికారి సిరికొండ రాజన్న, సహాయ అధ్యక్షుడు సిరికొండ వెంకటి, కోశాధికారి అనీల్, ఉపాధ్యక్షుడు గంగాధర్, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు సిరికొండ శ్రీనివాన్, నాయకులు సిరికొండ మొండయ్య, సిరికొండ రాజేశం తదితరులు ఉన్నారు.

## మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### - డైరెక్టర్ తిరుమలరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డైరెక్టర్(ఈఅండ్ఏం) మోకాళ్ళ తిరుమలరావు, ఈడి (కోల్ మూవ్‌మెంట్), చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బదావత్ వెంకన్న జాధవ్,జీఎం (కోఆర్డినేషన్) తాడబోయిన శ్రీనివాస్ అన్నారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డైరెక్టర్ (ఈఅండ్ఎం) ఎం. తిరుమలరావు, ఈడి (కోల్ మూవ్‌మెంట్) బి.వెంకన్న జాధవ్, జీఎం (కో-ఆర్డినేషన్) తాడబోయిన శ్రీనివాస్ లు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మహిళా ఉద్యోగినులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మహిళలు ధైర్యం, సాహసంతో విపత్తులను ఎదుర్కొని ముందుకు సాగాలని, మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రస్తుతం మహిళలు అంతరిక్ష రంగం నుంచి భూగర్భ గనుల వరకు అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతున్నారని అన్నారు. సింగరేణి సంస్థ మహిళలకు అన్ని విభాగాల్లో సమాన అవకాశాలు కల్పిస్తోందని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ వృత్తుల్లో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. అలాగే సింగరేణి నిర్వహించే అంతర్గత ఉద్యోగ నియామక పోటీ పరీక్షల్లో అర్హత సాధించి ఉన్నత స్థానాలను అధిరోహించి తదుపరి తరాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

**సూర్య ముత్తారం**

పశువుల ఆరోగ్యంపై రైతులు అప్రమత్తంగా ఉండాలని, గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తు టీకాలు వేయించాలని మచ్చుపేట సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్ కోరారు. శుక్రవారం ముత్తారం మండలంలోని మచ్చుపేటలో పశువైద్య అధికారి డాక్టర్ కళ్యాణి పర్యవేక్షణలో పశువులకు టీకాలు వేశారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ జ్యోతి లక్ష్మణ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ టీకాలు వేయడం వల్ల పశువులకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, రైతులు నిర్లక్ష్యం చేయకుండా తమ



పశువులకు సకాలంలో టీకాలు వేయించాలని సర్పంచ్ సూచించారు. గ్రామంలోని పశువుల యజమానులు తమ పశువులకు వ్యాధి రాకుండా ఉండేందుకు అధికారులు సూచించిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రలు సారయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

## ముగిసిన ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లాలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు 30 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించడం జరిగింది.జనరల్ కోర్సులకు సంబంధించి 5671 విద్యార్థులకు గాను 5571 విద్యార్థులు హాజరు కాగా 100 విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 546 విద్యార్థులకు గాను 494 విద్యార్థులు హాజరు కాగా 52 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొత్తంగా 97.55% విద్యార్థులు పరీక్షలు రాశారు. శుక్రవారం జనరల్ విభాగానికి చెందిన ద్వితీయ సంవత్సర పరీక్షలు ముగిసినవి. ఎవరైనా విద్యార్థులు పరీక్షలు సరిగా వ్రాయలేదని అనుకుంటున్న వారు మే నెలలో జరుగబోయే సప్లిమెంటరీ పరీక్షలకు సన్నద్ధం కావాలని, సమయాన్ని వృదా చేయరాదని పరీక్షల కన్వీనర్ బి. నారాయణ సూచించారు. ఎలాంటి అనుచిత నిర్ణయాలు తీసుకోకూడదని సూచించారు. జిల్లాలో మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, విద్యార్థులు ఏదైనా మానసిక ఒత్తిడికి లోనవుతున్న వారు టెలి మానస్ సహాయ కేంద్రం నెంబర్ 14416 కి ఫోన్ చేసిమానసిక వైద్యుల సహాయం పొందగలరని జిల్లా పరీక్షల కన్వీనర్ తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ పెన్నుల పంపిణీ పరీక్ష

**సూర్య మెట్‌పల్లి**



మండలంలోని జగ్గా సాగర్ గ్రామంలో శుక్రవారం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన సందర్భంగా జగ్గసాగర్ సర్పంచ్ పుల్ల జగన్ గౌడ్ అధ్వర్యంలో ZPHS హై స్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు నలభై (40) మంది పరీక్ష ప్యాడ్స్ మరియు పెన్స్ స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ 10/10 ఉత్తీర్ణత సాధించే విద్యార్థులకు 5,000 రూపాయలు పారితోషికం ఇవ్వడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిమ హాస్పిటల్ లో ఛత్రపతి శివాజీ యువసేన రక్తదాన సేవ

**సూర్య, సెంటినరీ కాలనీ**





ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడంలో ముందుండే ఛత్రపతి శివాజీ యువసేన మరోసారి తన సేవాభావాన్ని చాటుకుంది. దేవరంపల్లె గ్రామానికి చెందిన నేరెళ్ల రాజేశ్వరికి బ్రెయిన్ ట్యూమర్ శస్త్రచికిత్స ఉండగా అత్యవసరంగా రక్తం అవసరమైంది. ఈ విషయం తెలిసిన వెంటనే ఛత్రపతి శివాజీ యువసేన సభ్యులు స్పందించి కరీంనగర్‌లోని ప్రతిమ హాస్పిటల్‌లో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ముగ్గురు యువకులు ఒకేసారి రక్తదానం చేసి సేవాస్ఫూర్తిని చూపించారు. కొడపర్తి వినీత్ ఇప్పటివరకు 22 సార్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. అలాగే మహేష్, శ్రీకాంత్ కూడా రక్తదానం చేసి ఒక ప్రాణాన్ని కాపాడే గొప్ప పనిలో భాగస్వాములయ్యారు. రక్త దానం అనేది ప్రాణాలను కాపాడే మహత్తరమైన సేవ అని యువసేన సభ్యులు తెలిపారు. ఆపదలో ఉన్నవారికి వెంటనే స్పందించి సహాయం చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని వారు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని, ఒక్క రక్తదానం ఒక నిండు ప్రాణాన్ని కాపాడగలదని వారు ప్రజలకు పిలుపునిచ్చారు.

## ఇంకుడు గుంత పనులను పరిశీలించిన ఎంపిడిఓ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని రాంనగర్‌లో జరుగుతున్న ఇంకుడు గుంత పనులను శుక్రవారం ఎంపిడిఓ బద్రి శైలజరాణి పరిశీలించారు. రాంనగర్‌లో మురికి కాలువ కు ఆఖరు లో ఇంకుడు గుంత నిర్మించాలని అధికారులు ప్రతిపాదనలు పంపించారు. ఈ మేరకు ఈ పనులను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమపివీ రావు, పిఆర్ ఏఈ వరలక్ష్మి, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డు సభ్యులు పున్నం మణితేజ తదితరులు పాల్గొన్నారు.



# శిక్షణతో గ్రామాభివృద్ధి బాధ్యతలపై వార్డు సభ్యులకు స్పష్టత

## - పరిపాలన, పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన



**సూర్య, జాలపల్లి**

మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గత ఐదు రోజులుగా నిర్వహించిన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. గ్రామపంచాయతీ పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో గెలుపొందిన 130 మంది వార్డు సభ్యులకు పంచాయతీ వ్యవస్థ, గ్రామాభివృద్ధి ప్రణాళికలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు విధానం,శిక్షణలో ప్రధానంగా వార్డు సభ్యులు తమ వార్డులను ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలి, పంచాయతీ రాజ్ చట్టంలో పొందుపరిచిన అంశాలు, నాయకత్వ లక్షణాలు,స్వచ్ఛ భారత మిషన్, గ్రామాల్లో లే అవుట్, ఇంటి నిర్మాణాలకు అనుమతి, కార్యదర్శుల విధులు, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల విధులు,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వంటి అంశాలపై అవగాహన పొందారు.ఈ సందర్భంగా ఎంపీడీవో పద్మజ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారంలో వార్డు సభ్యులు కృషి చేయాలని అన్నారు. గ్రామ సభలను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని గ్రామాభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా బాధ్యత తీసుకోవాలని సూచించారు.

**- పరిపాలన, నిధుల వినియోగంపై స్పష్టత తెలిసింది**

**- ఆవుల శ్రీనివాస్,కుమ్మరికుంట.**

గ్రామపంచాయతీ పరిపాలనలో పాటించాల్సిన నియమాలు, గ్రామ సభ నిర్వహణ విధానం, పంచాయతీ నిధుల వినియోగంపై శిక్షకులు వివరంగా అవగాహన కల్పించారని తెలిపారు. ఈ శిక్షణ గ్రామాభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా అమలు చేయడానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

**- ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి బాటలు వేస్తాం...**

**- జెల్ల కనకయ్య, పెద్దాపూర్.**

గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలపై ఎలా ముందుకు సాగాలో శిక్షణలో వివరంగా చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. శిక్షణతో పరిపాలనలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి, నిధులను ఎలా వినియోగించాలని స్పష్టంగా తెలిపి అవగాహన కల్పించారు.

**- గ్రామ సమస్యల పరిష్కారం దిశగా పరిపాలన అందిస్తాం**

**- దాడి మనోహర్, కాచాపూర్**

గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి చేరేలా కృషి చేయడం, గ్రామ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై శిక్షణలో మంచి మార్గదర్శకాలు తెలిసినవి.గ్రామాభివృద్ధికి ప్రజలతో కలిసి పనిచేసి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం.

**- పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన పెరిగింది**

**- తీగల అశోక్**

పంచాయతీ పరిపాలనలో పారదర్శకత, నిధుల వినియోగం, అభివృద్ధి పనుల పర్యవేక్షణపై స్పష్టమైన అవగాహన కలిగిందన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా బాధ్యతాయుతంగా పనిచేసి గ్రామ అభివృద్ధికి కృషిచేసి ఆదర్శ గ్రామంగా కృషి చేస్తాం.






# మండలంలో వార్డు సభ్యుల శిక్షణ ముగింపు కార్యక్రమం

## - 12 గ్రామాల వార్డు సభ్యులకు శిక్ష పూర్తి - ఎంపీడీవో భాస్కర్ రావు

**సూర్య - ఎలిగేడు**

ఎలిగేడు మండలంలోని అన్ని గ్రామపంచాయతీల వార్డు సభ్యులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ముగింపు వేడుక శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో భాస్కర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఐదు రోజుల పాటు నిర్వహించిన ఈ శిక్షణలో వార్డు సభ్యులకు గ్రామ స్థాయి పరిపాలన, వార్డు సభ్యుల విధులు, బాధ్యతలు, గ్రామాభివృద్ధిలో వారి పాత్ర వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాల అభివృద్ధికి వార్డు సభ్యులు సర్పంచ్‌లతో కలిసి సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు.శిక్షణ పూర్తిచేసుకున్న వార్డు సభ్యులకు సర్పంచ్‌లతో కలిసి శాలువాలు కప్పి సత్కరించి వాడు సభ్యులకు ట్రైనింగ్ సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కిరణ్, సర్పంచ్‌లు, కప్పల ప్రవీణ్, ఏలేటి వెంకట రెడ్డి, పల్లెర్ల వెంకటేష్ గౌడ్, బాపయ్య, రమాదేవి, కొమురయ్య,గంగ జామున, సిద్ద తిరుపతి, గోపు రజిత, రంగు లత, దుగ్యాల వాణి,రామిడి శైలజ,12 గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకం సూపర్వైజర్ సూర్యకళ, జిల్లా మహిళా సంక్షేమ శాఖ సమన్వయకర్తలు అరుణ, శ్యామల, సుచిత్ర, మహిళా సంక్షేమ శాఖ సిబ్బంది, శిక్షకులు సురేష్, శివతో, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




### రాష్ట్ర వాలీబాల్ జట్టు కోచ్‌గా పంతం ప్రభాకర్...

**సూర్య, బోయినపల్లి**

భువనేశ్వర్‌లో జరిగే జాతీయస్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొనే తెలంగాణ మహిళల వాలీబాల్ జట్టుకు కోచ్‌గా పంతం ప్రభాకర్ వ్యవహరించను న్నట్లు సిరిసిల్ల జిల్లా విలాసాగర్ హైస్కూల్ ప్రధా నోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ తెలిపారు. స్వతహాగా వాలీబాల్ క్రీడాకారుడైన పంతం ప్రభా కర్ విలాసాగర్ హైస్కూల్లో ఫిజికల్ డైరెక్టర్గా విధు లు నిర్వర్తిస్తున్నాడు.

### మహిళలు చైతన్యవంతులుగా ఎదగాలి

**- ఆర్జీ-2 సేవా అధ్యక్షురాలు బండి వనజ-వెంకటయ్య**


**సూర్య, సెంటినరీ కాలనీ**



మహిళలు చైతన్యవంతులుగా ఎదగాలని ఆర్జీ-2 సేవా అధ్యక్షురాలు బండి వనజ-వెంకటయ్య అన్నారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జరుపనున్న దృష్ట్యా ఆర్జీ-2 ఏరియా పరిధి 8వ కాలనీలోని ఎస్ సిఒఎ క్లబ్, జీఎం కార్యాలయం నందు శుక్రవారం మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సేవా అధ్యక్షురాలు బండి వనజ-వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై ముందుగా పోటీల్లో పాల్గొంటున్న వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పోటీలను ప్రారంభించారు. బెలూన్ గ్లాస్, బాల్ ఇన్ ద బాస్కెట్, లెఫ్ట్ అండ్ రైట్ తదితర పోటీలు నిర్వహించగా పోటీలలో అధికారుల సతీమణులు,సింగరేణి ఉద్యోగాల్లో విధులు నిర్వహిస్తున్న మహిళ ఉద్యోగులు సుమారుగా వందమంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన వారికి ఈ నెల 18న జరగనున్న మహిళా దినోత్సవం నాడు బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని అధికార ప్రతినిధి అరవింద్ రావు (ఏజియం పర్సనల్) తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లీలావతి రాముడు, క్లబ్ సెక్రటరీ ప్రసాదిని, ఎస్ సిఒఎ క్లబ్ సభ్యులు, సేవా సమితి కో-ఆర్డినేటర్ అనూష, స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### 16వ తేదీన క్రీడా పాఠశాలల ఎంపిక పోటీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని విద్యార్థుల కోసం క్రీడా పాఠశాలల ఎంపిక పోటీలు ఈ నెల 16వ తేదీన నాగేపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి (ఎంఈఓ) ఎనగందుల కొమురయ్య తెలిపారు. రామగిరి మండలంలోని ప్రభుత్వ, ప్రభుత్వ ఆమోదిత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఈ ఎంపిక పోటీల్లో పాల్గొన వచ్చని ఆయన పేర్కొన్నారు. క్రీడా పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశం కోసం ఈ ఎంపిక పోటీలు నిర్వహించబడుతున్నాయని, ప్రస్తుతం 3వ తరగతి పూర్తి చేస్తున్న విద్యార్థులు మాత్రమే అర్హులని తెలిపారు. అలాగే విద్యార్థులు 1-9-2017 నుండి 31-8-2018 మధ్యలో జన్మించి ఉండాలని స్పష్టం చేశారు. పోటీలకు హాజరయ్యే విద్యార్థులు స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, 10 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, కుల ధ్రువీకరణ పత్రం, ఆన్‌లైన్ దరఖాస్తు ఫారమ్, లంచ్ బాక్స్ తీసుకుని రావాలని ఎంఈఓ సూచించారు. ఈ ఎంపిక పోటీల్లో భాగంగా 30 మీటర్ల ఫ్లైయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల పరుగు, 6x10 మీటర్ల పరుగు, మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్‌తో పాటు విద్యార్థుల ఎత్తు, బరువు వంటి అంశాలను కూడా పరీక్షించనున్నట్లు తెలిపారు. క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మండల విద్యాశాఖ అధికారులు సూచించారు.

### పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**- పోషకాహారం అందించాలి**

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- సిరిసిల్ల అశోక్ నగర్‌లోని అంగన్వాడీ కేంద్రంలో ఆకస్మిక తనిఖీ**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదే శించారు.సిరిసిల్ల పట్ట ణం అశోక్ నగర్‌లోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు రిజిస్టర్ తనిఖీ చేసి, మొత్తం ఎందరు పిల్లలు ఉన్నారు. రోజూ ఎందరు వస్తున్నారో ఆరా తీశారు. పలువురు పిల్లల తల్లులతో మాట్లాడి, గుడ్డు, పోషకాహారం ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లల ఎత్తు, బరువు కొలిచిన వివరాలు, ఆన్లైన్ అలాగే రిజిస్టర్ నమోదు చేసిన వివరాలు పరిశీలించారు. కేంద్రంలో నిలువ ఉన్న గుడ్లు, బాలా అమృతం తనిఖీ చేశారు. పిల్లల ఎత్తు, బరువు కొలిచే యంత్రాల పనితీరు పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలు రోజూ వచ్చేలా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లలు, గర్భిణులు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.